Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

హారిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
బ్రాహ్మణ భోజనాలు
అతి తక్కువ ధరలకే లభించును
All Function Catering (Veg) Order Taken
ప్రొప్రైయిటర్ : సంతోష్ కుమార్
Ph : 8985488221
9014911305
పెదగదిలి, సింహగిరి కోలని, విశాఖపట్నం

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 261 విశాఖపట్నం, 02 ఆగస్టు 2024 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం: సీఎం చంద్రబాబు



సున్నిపెంట: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. కర్నూలు జిల్లా సున్నిపెంటలో నిర్వహించిన 'మన నీరు-మన సంపద' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుప్రీం తీర్పుపై స్పందించారు. "సామాజిక న్యాయం, దామాషా ప్రకారం ప్రతి వర్గానికి న్యాయం చేయడం తెదేపా సిద్ధాంతం. గతంలో వర్గీకరణకు సంబంధించి ఏబీసీడీలుగా కేటగిరీ తీసుకొచ్చాను. అందరికీ న్యాయం జరగాలి. ఎన్నికల్లో టికెట్ల కేటాయింపు కూడా అలాగే చేశాం. ఈ ప్రభుత్వం అందరిది.. మీ అందరివాడిగా ఉంటా" అని చంద్రబాబు తెలిపారు.

గత ప్రభుత్వం నీటిపారుదల ప్రాజెక్టులను పట్టించుకున్న పాపాన పోలేదని సీఎం విమర్శించారు. ప్రాజెక్టులకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత తనదని చెప్పారు. సంపద సృష్టితో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను నెరవేరుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## భారత్‌లో వియత్నాం ప్రధాని పర్యటన..



ప్రపంచంలోనే అగ్రదేశాల్లో ఒకటిగా భారత్ నిలిచిందని.. అది కూడా ప్రధాని మోదీ నాయకత్వంలోనే సాధ్యమైందన్నారు వియత్నాం ప్రధాని ఫామ్‌మిన్ చిన్. మూడు రోజుల పర్యటనలో భాగంగా భారత్ విచ్చేసిన ఆయన ప్రధానమంత్రిపై ప్రశంసలు కురిపించారు. గత 10 సంవత్సరాల్లో ప్రధాని మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని కొనియాడారు. ప్రపంచ స్థాయిలో అగ్రశక్తిగా భారతదేశం తనదైన ముద్ర వేయడంలో మోదీ మార్క్ ఉందన్నారు. 18వ లోక్‌సభ ఎన్నికల్లో చారిత్రాత్మక విజయం సాధించినందుకు గానూ ప్రధాని మోదీ, బీజేపీ, ఎన్డీఏలకు ఆయన అభినందనలు తెలిపారు. వరుసగా మూడోసారి అధికారం చేపట్టిన ప్రధాని మోదీ, ఎన్డీఏ పార్టీ.. భారత ప్రజలకు మరిన్ని ప్రయోజనాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు వియత్నాం ప్రధాని ఫామ్‌మిన్ చిన్.

ఇదిలా ఉంటే.. భారతదేశం వియత్నాంను తన యాక్ట్ ఈస్ట్ పాలసీకి కీలక స్తంభంగా.. ఇండో-పసిఫిక్ దృష్టిలో ఒక ముఖ్యమైన భాగస్వామిగా పరిగణిస్తుంది. ఈ క్రమంలోనే భారత్, వియత్నాం దేశాలు తమ వ్యూహాత్మక సంబంధాలను

(మిగతా 2లో)

## కొండవాలు ప్రాంతాలలో శిధిలావస్త ఇళ్లను గుర్తించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అధిక వర్షాలు దృష్ట్యా నగరంలో గల కొండవాలు ప్రాంతాల నందు శిథిలావస్థలోనున్న ఇళ్లను గుర్తించి, ప్రమాదాలకు గురి కాకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టే దిశగా సర్వే నిర్వహించి ప్రణాళికలను సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్,ముఖ్య పట్టణ ప్రణాళికాధికారి బి.సురేష్ కుమార్ లతో కలసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరం నందు ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, యుసిడి అధికారులు, జోనల్ కమిషనర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అధిక వర్షాలు దృష్ట్యా, నగరంలో గల కొండవాలు ప్రాంతాల నందు శిథిలావస్థలోనున్న ఇళ్లను గుర్తించేందుకు వెంటనే ప్లానింగ్, ఎమినిటీస్ కార్యదర్శులు, కమ్యూనిటీ ఆర్గనైజర్లతో సర్వే నిర్వహించాలని, అయా ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రమాదాలకు గురి కాకుండా వారిని అప్రమత్తం చేయాలని, ప్రమాదాల సంభవించినప్పుడు ప్రజలకు ఆశ్రయాలు కల్పించేందుకు తాత్కాలికంగా ముందస్తుగా రిహాబిలిటేషన్ కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు కమిషనర్ ఆదేశించారు. అలాగే కొండవాలు ప్రాంతాల్లో నివాసాలు ఎంత విస్తీర్ణంలో ఉన్నవో సర్వే చేసి, నివాసితులు ప్రమాదాలకు గురికాకుండా శాశ్వత ప్రాతిపదికన అవసరమగు రక్షణ గోడలు, ఇతర రక్షణ చర్యలు, ప్రత్యామ్నాయ దిశగా శాశ్వత పునరావాస ఆశ్రయాలు ఏర్పాటు కు ప్రణాళికలను, రోడ్లు, త్రాగునీరు ఇతర మౌలిక

(మిగతా 2లో)

## ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన బిజెపి జాతీయ నాయకులు జీవీఎల్ నరసింహారావు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం కల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై బిజెపి మాజీ పార్లమెంటు సభ్యులు జీవీఎల్ నరసింహారావు హర్షం వ్యక్తం చేశారు. విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ల కోసం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అవసరమని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఎస్సీ ఎస్టీలలోని వెనుకబడిన కులాలకు, తెగలకు లబ్ధి జరుగుతుందని జీవీఎల్ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ వర్గీకరణను పార్లమెంటులో అనేక సందర్భాలలో తాను ప్రస్తావించి, సమర్ధించిన విషయాన్ని గుర్తుచేస్తూ జీవీఎల్, ఈరోజు వెలువడిన

(మిగతా 2లో)

## ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి



**న్యూఢిల్లీ, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, విశాఖపట్నం లోని ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి కావలసిన నిధులను తక్షణం విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం నుండి మొదటి దశకు ఇప్పటికీ విడుదల కాకపోయిన రూ.150 కోట్లు ఇంకా పెండింగ్‌లో ఉండగా, రెండవ దశకు అదనంగా రూ.400 కోట్లు కావాలని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశామని ఆయన అన్నారు. ఈ నిధులను త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం కింద ఆంధ్రప్రదేశ్ లోని కేంద్ర విశ్వవిద్యాలయాలకు ప్రత్యేక నిధుల అవసరాన్ని కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ప్రాంతీయ మరియు గిరిజన విద్యలో కీలక పాత్ర పోషించబోతున్న ఆంధ్రప్రదేశ్ కేంద్ర విశ్వవిద్యాలయం మరియు కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయానికి ప్రస్తుత సవాళ్లను అధిగమించడానికి మరియు వాటి లక్ష్యాలను నెరవేర్చడానికి ప్రత్యేక దృష్టిని చూపెట్టాలి అని ఆయన కోరారు.

ప్రస్తుతం కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయంలో తగిన సౌకర్యాలు లేకుండా నిర్వహణ జరగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ప్రతిపాదించిన రెల్లి గ్రామం, విశాఖపట్నానికి సమీపంగా ఉన్నందువల్ల విద్యార్థుల ఇంటర్న్‌షిప్‌లు మరియు ఫ్యాకల్టీ నియామకానికి మెరుగైన అవకాశాలు వంటి అనేక ప్రయోజనాలు ఉండేవి అని ఆయన పేర్కొన్నారు.

విద్యా బడ్జెట్ కేటాయింపులను పెంచినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర విద్యాలయాల బడ్జెట్ 11.22% పెరగడం ద్వారా విద్యా నాణ్యత మరియు మౌలిక సదుపాయాలను మెరుగు పరచడానికి బలమైన కట్టుబాటును ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు.

అదనంగా, కేంద్ర విశ్వ విద్యాలయాల బడ్జెట్ 38.16% పెరిగినప్పటికీ, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ గిరిజన విశ్వ విద్యాలయాల కోసం కేటాయిం పులు కేంద్ర విశ్వవిద్యాలయాల మద్దతు కింద పొందుపరచ బడ్డాయని ఆయన పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సంస్థలు తమ కీలక విద్యా

(మిగతా 2లో)

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆగస్టు 15వ తేదీన పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించతలపెట్టిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వేడుకల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టరేట్ మీటింగు హాలులో గురువారం ఉదయం జరిగిన సమీక్షా సమావేశంలో అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో వ్యవహరించి వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా శాఖల పరిధిలో అత్యుత్తమ సేవలందించిన వారి పేర్లనే అవార్డులకు సిఫార్సు చేయాలని హితవు పలికారు. అవార్డుకు గౌరవం పెరిగే విధంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని మాత్రమే గుర్తించి పేర్లను ఈ నెల 5వ తేదీలోగా పంపించాలని సూచించారు. పిల్లల్లో దేశభక్తిని పెంపొందించేలా వేడుకలను నిర్వహించాలని, సాంస్కృతిక కార్యక్రమాలను చేపట్టాలని చెప్పారు. ఏటా జరుపుకునే తరహాలోనే పాఠశాల విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ పథకాల శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు చేపడతామని ఆ మేరకు ఆయా విభాగాల పరిధిలో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

నగరంలోని పోలీస్ మైదానంలో ఆగస్టు 15వ తేదీ ఉదయం 9 గంటల నుంచి జరిగే స్వాతంత్ర్య వేడుకలకు జిల్లా ప్రజలు, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబీకులు, ఇతర ప్రముఖులు ఆహ్వానితులేనని పేర్కొన్నారు. స్టేజ్ అలంకరణ, సీట్ల ఏర్పాటు, సౌండ్ సిస్టం, మైదానంలో అవసరమైన మేరకు మరమ్మతులు చేపట్టే విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా సరిచూసుకొని ఏర్పాట్లు చేసుకోవాలని హితవు పలికారు. పైలెట్ వాహనం, శకటాల ప్రదర్శనకు ఉపయోగించే వాహనాల ఫిట్‌నెస్ చెక్ చేసుకోవాలన్నారు. జీవీఎంసీ ఆధ్వర్యంలో ముందుగానే పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, వేడుకల రోజు అందరికీ సరిపడా తాగునీరు సమకూర్చాలని చెప్పారు. పోలీసు, ఎన్.సి.సి. విభాగాల వారు గార్డ్ ఆఫ్ ఆనర్, పరేడ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దృష్టి సారించాలని, సమన్వయం చేసుకోవాలని సూచించారు. వేడుకులకు వచ్చే అతిథులకు, సామాన్య ప్రజలకు, విద్యార్థులకు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూసుకోవాలని, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు సరిచూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆయా శాఖల ప్రగతి నివేదికలను ఈ నెల 5వ తేదీలోగా పంపించాలని చెప్పారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు

(మిగతా 2లో)

## లోక్‌సభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రసంగం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రజలకు సేవ చేసే అవకాశం ఇచ్చినందుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు మరియు రైల్వే విషయాలలో ప్రధాని మోదీ చురుకైన ప్రమేయాన్ని ప్రశంసించారు. గత కొన్నేళ్లుగా రైల్వేలకు రికార్డు స్థాయిలో కేటాయింపులు చేసినందుకు కేంద్ర మంత్రి వైష్ణవ్ ఎఫ్ఎం నిర్మలా సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రోజూ దాదాపు 20,000 రైళ్లను నడపడానికి పగలు, రాత్రి శ్రమిస్తున్న దాదాపు 12 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైల్వేలు దేశానికి జీవనాధారమని మరియు దేశ ఆర్థిక వ్యవస్థపై ఆధారపడిన కీలకమైన సంస్థ అని ఆయన ఉద్ఘాటించారు. రైల్వేలను రాజకీయం లేకుండా చేసి దేశ ప్రయోజనాల కోసం దాని అభివృద్ధిపై దృష్టి సారించాలని ఆయన పార్లమెంటును కోరారు. గత రెండు రోజుల్లో ప్రభుత్వ మరియు ప్రతిపక్ష ఎంపీల నుండి అనేక సూచనలు వచ్చాయని ప్రదర్శించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. రైల్వేలు, ప్రధాని మోదీ పని పట్ల చూపిన ప్రశంసలకు ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తన ప్రసంగంలో మూడు ప్రధాన విభాగాలుగా విభజించబడిన 10 కీలక అంశాలపై దృష్టి పెడుతుందని స్పష్టం చేశారు: సాధారణ విధానం, ప్రాంతీయ సమస్యలు, మరియు రైల్వేలు ప్రధానమంత్రి మోదీ దార్శనికతకు అనుగుణంగా ఎలా ఉన్నాయి. బిజెపిలో, వారు కారణాల కోసం పోరాడుతున్నారని, గడ్డం మీద విమర్శలు చేస్తారని మరియు చర్చలకు దూరంగా ఉండకుండా తదనుగుణంగా స్పందిస్తారని ఆయన పేర్కొన్నారు. రైల్వే అనేది సామాన్యుల సవారీ అని, గత 10 సంవత్సరాలుగా, మధ్యతరగతి మరియు ఆకాంక్షించే మధ్యతరగతి ప్రజలు దాని సేవలను పొందగలిగేలా అనేక చర్యలు తీసుకున్నారని ఆయన నొక్కి చెప్పారు. స్లీపర్ మరియు నాన్-ఏసీ కోచ్‌లతో సహా సాధారణ కోచ్‌ల నిష్పత్తి, ఏసీ కోచ్‌ల నిష్పత్తి దాదాపు 2:1 అని ఆయన హైలైట్ చేశారు. ప్రయాణ డిమాండ్‌కు ప్రతిస్పందనగా, రాబోయే నెలల్లో సుమారు 2,500 అదనపు జనరల్ కోచ్‌లను ఉత్పత్తి చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే కాలంలో, దాదాపు 10,000 అదనపు జనరల్ కోచ్‌లను ఉత్పత్తి చేయనున్నామని, జనరల్ కోచ్‌ల లభ్యతతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తామని ఆయన పేర్కొన్నారు. గత సంవత్సరం ప్రారంభించిన "అమృత్ భారత్" కార్యక్రమం కింద సరసమైన ధరలతో అత్యుత్తమ రైల్వేలను ప్రధాని మోదీ ఊహించారని అశ్విని వైష్ణవ్ పేర్కొన్నారు.

అదనంగా 50 అమృత్ భారత్ రైళ్ల ఉత్పత్తిని కొనసాగించాలని ప్రధాని మోదీ నిర్ణయించారని ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాబోయే 50 అమృత్ భారత్ రైళ్లలో 13 కొత్త మెరుగుదలలు చేర్చబడతాయని ఆయన పేర్కొన్నారు. చాలా మంది ప్రతిపక్ష ఎంపీలు కూడా తమ ప్రాంతాలకు వందే భారత్ రైళ్లను డిమాండ్ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేశంలోని ఇంజనీర్లు మరియు సాంకేతిక నిపుణులు ఎలాంటి విదేశీ సహాయం లేకుండా వందే భారత్ రైళ్లను నిర్మించగల ప్రతిభావంతులని ప్రధాని మోదీ నొక్కి చెప్పారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోదీ వందేభారత్ రైళ్లను ప్రారంభించినప్పుడు, ఎటువంటి వివక్ష లేకుండా దేశం మొత్తాన్ని కవర్ చేయాలనే ఉద్దేశ్యంతో అయన పేర్కొన్నారు. వందే మెట్రో రైలు, 150-200 కి.మీ పరిధి కోసం రూపొందించ బడింది, ఇది ప్రస్తుతం పరీక్షించబడుతోంది మరియు ప్రయాణీకుల సేవలను

(మిగతా 2లో)

## హిమాచల్ ప్రదేశ్‌లో క్లౌడ్ బరస్ట్



హిమాచల్ ప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాల్లో అకస్మాత్తుగా విరుచుకుపడిన కుంభవృష్టి బీభత్సం సృష్టిస్తోంది. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఒకరు చనిపోగా, పదుల సంఖ్యలో గల్లంతయ్యారు. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలో సమేజ్‌ఖాద్‌లోని హైడ్రోపవర్ ప్రాజెక్టు సమీపంలో క్లౌడ్ బరస్ట్ సంభవించింది. మరోవైపు, అకస్మాత్తు వరదల్లో కొట్టుకుపోతున్న వారి సంఖ్య పెరుగుతోంది. క్లౌడ్ బరస్ట్ కారణంగా ఈ ఉదయం పార్వతి నది సమీపంలోని భవనం కొట్టుకుపోయింది.

**30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది**

వార్త 8లో

## 'పోస్టుమార్టం చేయలేక పారిపోవాలనుకున్నా'- వయనాడ్‌వైద్యురాలు

వయనాడ్: వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో శిథిలాలను తీస్తున్న కొద్దీ మృతదేహాలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పటికే 200లకు పైగా దేహాలను బయటకు తీసినట్లు సమాచారం. అయితే, దారుణ స్థితిలో ఉన్న వాటిని చూసి వైద్యులు కూడా వణికిపోతున్నట్లు తెలుస్తోంది. అక్కడి హృదయవిదారక పరిస్థితులతో కలత చెందుతున్నట్లు శవపరీక్షలు చేస్తోన్న వైద్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఈ క్రమంలో ఛిద్రమైన మృతదేహాలకు పోస్టుమార్టం చేయలేక పారిపోవాలనుకున్నట్లు ఓ ప్రభుత్వ వైద్యురాలు చెప్పడం అక్కడి పరిస్థితులకు అద్దం పడుతోంది.

"ఎన్నో ఏళ్లుగా వైద్య వృత్తిలో ఉన్నా. ఎన్నో మృతదేహాలకు పోస్టుమార్టం చేశా. ఇక్కడ పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయి. ఓ శరీరం చూస్తే మొత్తం ఛిద్రమయ్యింది. రెండోదాన్ని చూడలేకపోయా. అది కూడా ఏడాది చిన్నారిది. అటువంటి మృతదేహాలు వరుసగా వస్తూనే ఉన్నాయి. అందులో అనేకం గుర్తించలేనంతగా ఉండటం కలచివేసింది. ఇక పోస్టుమార్టం చేయలేనని అనుకున్నా. ఆ ప్రాంగణం నుంచి బాధితుల సంరక్షణ కేంద్రానికి పారిపోదామనుకున్నా. కానీ, ప్రత్యామ్నాయం లేదు. అలా మొత్తంగా 18 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించా" అని వయనాడ్ ఘటన ప్రదేశంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ వైద్యురాలు భావోద్వేగంతో వివరించారు.

ఒక బృందం అక్కడ ఉండగా.. ఇతర ప్రాంతాల నుంచి ఫోరెన్సిక్, వైద్య బృందాలు చేరుకున్నాయి. రాత్రి 11.30 గంటల వరకు విధులు కొనసాగించాం. మొత్తం ఆ ఒక్కరోజు 93 మృతదేహాలకు శవపరీక్ష నిర్వహించినట్లు సదరు వైద్యురాలు వెల్లడించారు. అయితే, దారుణ స్థితిలో ఉన్న మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడమనేది అనుభవమున్న వైద్యులకూ ఇబ్బందిగా మారిందన్నారు. మానసిక ఒత్తిడిలోనూ విశ్రాంతి లేకుండా వైద్యసిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని చెప్పారు. మరోవైపు ప్రాణాలతో బయటపడిన బాధితులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు కేరళ ఆరోగ్యశాఖ మంత్రి వీణా జార్జ్ పేర్కొన్నారు.

### ఏపీ, తెలంగాణ రైల్వే ప్రయాణికులకు శుభవార్త

దక్షిణ మధ్య రైల్వే తాజాగా కీలక ప్రకటన చేసింది. దీని వల్ల ట్రైన్ ప్యాసింజర్లకు ఊరట కలుగుతుందని చెప్పుకోవచ్చు. ఇంతకీ రైల్వేస్ ఏ నిర్ణయం తీసుకుంది? ఎవరికి ప్రయోజనం కలుగుతుంది?

సామర్లకోట రైల్వే స్టేషన్‌లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఆపాలనే నిర్ణయాన్ని మరో ఆరు నెలల పాటు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. దీని ప్రకారం విశాఖపట్నం- సికింద్రాబాద్ (20833), సికింద్రాబాద్-విశాఖపట్నం (20834) ట్రైన్ ఆగస్టు 3వ తేదీ నుంచి సామర్లకోటలో ఆగనుంది. దక్షిణ మధ్య రైల్వే అధికారులు రైలు ప్రయాణికులు షెడ్యూల్‌లో మార్పును గమనించాలని, తదనుగుణంగా వారి ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సూచించారు.

కాగా ఇండియన్ రైల్వేస్ వందే భారత్‌లో స్లీపర్ ట్రైన్స్ కూడా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తోంది. ఇప్పటికే రైల్వేస్ ఈ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. స్లీపర్ ట్రైన్ తయారు చేసింది. టెస్టింగ్ కూడా చేస్తోంది. ఇందులో అదిరిపోయే ఫీచర్లు ఉంటాయని రైల్వే మంత్రి వెల్లడించారు.

**విశాఖ సమాచారమ్**
**ప్రతులకు, ప్రకటనలకు**
**సెల్: 9393949345, 8247526179**

# సామాజిక ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జీవీఎంసీ కమిషనర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఎన్.టి.ఆర్ భరోసా పింఛను పథకంలో భాగంగా నిరుపేద వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులకు సామాజిక పింఛన్లను అందించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన జీవీఎంసీ 5వ జోన్ 41వ వార్డు పోస్ట్ ఆఫీస్ వీధి సెబాస్టియన్ కాలనీ లోని సచివాలయం నెంబర్ 1086319 పరిధిలో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 1వ తేదీన ఎన్.టి.ఆర్ భరోసా పథకం లో భాగంగా సామాజిక ఫించన్లను, నిరుపేద వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, డయాలసిస్ రోగులకు ఈ పథకం ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం జ్ఞానాపురంలోనే ఎర్రిగెడ్డను పరిశీలించి కాలువలో పూడికలు ఫ్లోటింగ్ మెటీరియల్ అధికంగా వస్తున్నందున వాటిని ఎప్పటికప్పుడు అదుపు చేసేందుకు చర్యలు చేపట్టాలని, జ్ఞానపురం చుట్టుపక్కల నుండి వర్షపునీరు ప్రధాన ఘాట్ లో చేరుతున్నందున కాలువలు పొంగి చుట్టుపక్కల నివాసిత ప్రాంతాలకు నీరు చేరుతున్నందున దానికి శాశ్వత పరిష్కారం కొరకు చర్యలు చేపట్టాలని పర్యవేక్షక ఇంజినీరు వేణుగోపాలరావును ఆదేశించారు. ప్రస్తుతం వర్షాలు విరివిగా పడుతున్నందున స్టాప్ డయేరియా క్యాంపెయిన్, అతిసార వ్యాధి, డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, అలాగే దోమల వృద్ధి చెందకుండా అవగాహన సదస్సులు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డా.నరేష్ కుమార్ ను ఆదేశించారు.

ఈ పర్యటనలో 5వ జోనల్ కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు, ఏఎంఓహెచ్ డా.సునీల్ కుమార్, ఏసిపి వెంకట్రావు, ఏపీడి పద్మావతి, రెవెన్యూ ఆఫీసర్ బాబురావు, సచివాలయ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి లో 97 శాతం పింఛన్ల పంపిణి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం, అర్బన్ ప్రాంతాలలో గురువారం(తొలిరోజు) లబ్ధిదారులకు 97 శాతం మేర పింఛన్ల పంపిణి కార్యక్రమం జరిగింది.భీమిలి మండలం లోచిప్పాడ లో జరిగిన కార్యక్రమం మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి లబ్ధిదారునికి పింఛన్ అందజేశారు. ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ మొత్తం 6161మంది కి గాను తొలి రోజునే 5922 మందికి పింఛన్లు పంపిణి చేసి 97 శాతం మేర పూర్తి చేశామన్నారు. భీమిలి జోన్ 4 డివిజన్లలో గురువారం(తొలిరోజు)96.59 శాతం మేర పింఛన్లు పంపిణి జరిగింది. భీమిలి జోన్ 4 వ డివిజన్ పరిధి ఉప్పాడ లో జరిగిన కార్యక్రమం లో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి లబ్ధిదారునికి పింఛన్ అందజేశారు మొత్తం 8675 మంది కి గాను 8379 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణి అయి 96.59 శాతం పూర్తి చేశామని మిగిలిన వారికి శుక్రవారం ఉదయం లబ్దిదారుల ఇంట్లకు వెళ్లిపింఛన్లు పంపిణి చేయనున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భం గా ఎంపీడీఓ, జోనల్ కమిషనర్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత గత నెలలో తొలి రోజే పింఛన్ల పంపిణి వేగవంతం గా పూర్తి చేశామని, అలాగే ఈ నెల కూడా 97శాతం వరకు పూర్తి చేసామని మిగిలిన లబ్దిదారులకు శుక్రవారం ఉదయం పింఛన్ దారుల ఇంటికి వెళ్లి పింఛన్లు అందజేస్తామని వారు స్పష్టం చేశారు.

# బెన్నవరం వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం హర్షనీయం

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలోని బెన్నవరం గ్రామాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ సందర్శించి బెన్నవరం వంతెన నిర్మాణానికి ఏఐఐబి గ్రాంట్ కింద రూ. 2 కోట్లు మంజూరు చేయడం హర్షనీయమని స్థానిక సర్పంచ్ బచ్చల సన్యాసమ్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని పలుమార్లు అప్పటి ప్రజాప్రతినిధులను అధికారులను కోరిన ఫలితం లేకపోయిందని అన్నారు. కాగా అల్లూరి సీతారామరాజు జయంతి రోజున తమ పంచాయతీలో వంతెన నిర్మించాలని కూటమి నాయకులతో కలిసి నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి తమ సమస్యను విన్నవించామని, నేడు కూటమి ప్రభుత్వ హయాంలో జిల్లా నూతన కలెక్టర్ దినేష్ కుమార్ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉందని, దీంతో తమ పంచాయితీ ప్రజల చిరకాల కోరిక తీరనుందని, దాంతోపాటు రహదారి కష్టాలు తీరుతున్నాయని, దీనికి పంచాయతీ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. అంతేకాకుండా పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా వంతెన నిర్మాణం త్వరితగతన చేపట్టి వేగంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశించడం హర్షనీయమని అన్నారు. గురువారం నాడు గన్నవరం పంచాయతీ ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, పూజారి నారాయణమూర్తి, మరిగల చంటిబాబు, బురిడీ భాస్కరరావు, గెమ్మెల దన్ను, గొల్లూరి శంకర్రావు, సొలబం కంతం నాయుడు, జర్త రాజేందర్, ఉల్లి రమణ, మర్రి శ్రీను, వంతల రాజబాబు, జర్త కర్రీ దొర, తదితరులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

**పంచాంగం**

**శుక్రవారం 02 -08-2024**
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, గ్రీష్మరుతువు
**ఆషాఢ మాసం**

| | |
|---|---|
| తిథి | : బ. త్రయోదశి ప. 03.29 |
| నక్షత్రం | : ఆరుద్ర ప. 12.22 |
| వర్జ్యం | : రా. 12.39 ల 2.17 |

## ఏపీలో పెన్షన్ల పండుగ.. తొలి రోజే 96 శాతం పంపిణీ పూర్తి



ఏపీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ దాదాపు పూర్తయింది. ఒక్క రోజులో పెన్షన్ల పంపిణీ పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టగా.. దాదాపు 96 శాతం కంప్లీట్ అయింది. అత్యధికంగా కృష్ణా జిల్లాలో పెన్షన్ల పంపిణీ జరగ్గా.. అత్యల్పంగా అల్లూరు జిల్లాలో పంపిణీ చేశారు అధికారులు. ఇక.. సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలోని గుండుమలలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు సీఎం చంద్రబాబు.

ఈ నెలకు సంబంధించి 64లక్షల 82వేల మందికి ఏపీ ప్రభుత్వం పెన్షన్లు అందిస్తోంది. అందుకోసం 2వేల 737 కోట్ల నిధులు విడుదల చేసింది. ఇక.. ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించారు. అధికారులే ఇంటికి వచ్చి 4వేల రూపాయల పెన్షన్ అందిస్తుండటంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. పెన్షన్ల పంపిణీలో సమస్యలు వస్తే వెంటనే పరిష్కరించేలా ప్రతి జిల్లా కేంద్రంలోని DRDA కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు అధికారులు.

## మోగిన పాఠశాల యాజమాన్య ఎన్నికల నగారా



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం .పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికల నగర మోగింది. ఈ మేరకు చోడవరం మండల విద్యాశాఖాధికారి కె. సింహాచలం గురువారం నోటిఫికేషన్ విడుదల చేశారు. చోడవరం మండలంలో గల 42 ప్రాథమిక పాఠశాలలకు, 5 ప్రాథమికోన్నత పాఠశాలలకు 14 ఉన్నత పాఠశాలలు మొత్తం 61 పాఠశాలలకు పాఠశాల యాజమాన్య కమిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నారు. దీని ప్రకారం ఆగష్టు1 న ఎన్నికల జాబితా విడుదల చేశారు. ఆగష్టు 8 న ఎన్నికలు నిర్వహించనున్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

### భారత్‌లో వియత్నాం ప్రధాని పర్యటన.. పీఎం మోదీపై ప్రశంసలు

విస్తరించేందుకు కొత్త కార్యాచరణ ప్రణాళికను రూపొందించాయి. అలాగే రెండు దేశాలూ స్వేచ్ఛా, నియమాల ఆధారిత ఇండో-పసిఫిక్ కోసం పని చేస్తాయని.. మేము విస్తార్‌వాద్‌కు కాదు, 'వికాస్‌వాద్‌కి' మద్దతు ఇస్తున్నామని ప్రధాని మోదీ అన్నారు. ఇరు దేశాల ప్రధానులు విస్తృతస్థాయి చర్చల అనంతరం.. 300 మిలియన్ డాలర్ల డీల్‌కు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డీల్ ఆగ్నేయ ఆసియా దేశం సముద్ర భద్రతను బలోపేతం చేయడానికి తోడ్పడుతుందని ప్రధాని మోదీ వెల్లడించారు.

### కొండవాలు ప్రాంతాలలో శిథిలావస్త ఇళ్లను గుర్తించండి

సదుపాయాలను గుర్తించి అవసరమగు వాటి కల్పన కొరకు ప్రణాళికలను సిద్ధం చేయాలన్నారు. కొండవాలు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలను జీవీఎంసీ యంత్రాంగం అప్రమత్తం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులు వారి వారి ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల కొరకు మౌలిక సదుపాయాల కల్పనకై సూచిస్తున్న ప్రతిపాదనలకు అనుగుణంగా, ముందస్తుగా అధికారులు సర్వే నిర్వహించుకోవాలని, అలాగే ఎన్ని రోడ్లు ఎంత విస్తీర్ణంలో వేయడం జరిగింది లాంటి తదితర చెక్ లిస్టును తయారు చేసుకుని ప్రణాళికలను సిద్ధం చేసుకున్నట్లయితే తగిన ఖర్చును నియంత్రించుకోగలమని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. ప్రజలకు అందించే సేవలో ఎటువంటి లోటుపాటులుడ లేకుండా సచివాలయాలు, కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ నిర్వహించాలని పెట్టినందుకు ఇంకేం కరెక్షన్ చేశాను జోనల్ కమిషనర్లకు కమిషనర్ ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో పిడి యుసిడి ఫణి రామ్, జోనల్ కమిషనర్లు కె.కనకమహాలక్ష్మి, జె.విజయలక్ష్మి, ఆర్.జి.వి.కృష్ణ, బి.సన్యాసినాయుడు, హేమావతి, పర్యవేక్షక ఇంజనీర్లు సాంసన్ రాజు, రామ్మోహన్ రావు, వేణుగోపాల్, గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిసిపిలు, ఏసీపీలు, ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన బిజెపి జాతీయ నాయకులు జీవీఎల్ నరసింహారావు

తీర్పు ఎస్సీ ఉప కులాలయిన మాదిగ, రెల్లి కులాలకు న్యాయం చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మూడు దశాబ్దాలుగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కొరకు పోరాటం చేసిన మందకృష్ణ మాదిగ గారికి, ఇచ్చిన మాట ప్రకారం సుప్రీంకోర్టులో వర్గీకరణను తమ ప్రభుత్వం ద్వారా సమర్థించి సానుకూల తీర్పుకు సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి జీవీఎల్ ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన నేపథ్యంలో త్వరలో రెండు తెలుగు రాష్ట్రాలు ఎస్సీ ఎస్టీ వర్గీకరణకు తగిన చర్యలు తీసుకోవాలని జీవీఎల్ కోరారు.

### ఆంధ్ర విశ్వవిద్యాలయం అభివృద్ధికి నిధులు విడుదల చేయాలి

మిషన్లను కొనసాగించడానికి అవసరమైన వనరులు మరియు నిధులను పొందడాన్ని నిర్ధారించుకోవాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకువచ్చారు.

### స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

భాగస్వామ్యం కావొచ్చని ఆ మేరకు సీటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం కేటాయించిన ఇన్ ఛార్జి మంత్రి వర్యుల చేతుల మీదుగా పతాక ఆవిష్కరణ జరుగుతుందని స్పష్టం చేశారు.

సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఇన్చార్జి డీఆర్వో టి. సీతారామ మూర్తి, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఏడీసీపీ నారాయణరావు, ఏసీపీ ప్రభాకర్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### లోక్‌సభలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రసంగం

మెరుగుపరుస్తుంది. సుదూర ప్రయాణాల కోసం వందే స్లీపర్ రైలు అభివృద్ధి చేయబడుతోందని, మొదటి రైలు ఇప్పటికే తయారు చేయబడి ప్రస్తుతం పరీక్షలో ఉందని ఆయన పేర్కొన్నారు. వందే భారత్, అమృత్ భారత్, వందే మెట్రో మరియు వందే స్లీపర్ రైళ్ల కలయిక రాబోయే సంవత్సరాల్లో ప్రయాణీకుల సేవలను గణనీయంగా పెంచుతుందని ఆయన హైలైట్ చేశారు. ప్రయాణికుల భద్రతకు సంబంధించిన ముఖ్యమైన అంశాన్ని రాజకీయం చేయనందుకు ఇరువైపులా ఉన్న ఎంపీలను ఆయన అభినందించారు. మానవరహిత రైల్వే క్రాసింగ్‌ల సమస్యను ఆయన ప్రస్తావించారు, 2019లో అలాంటి క్రాసింగ్‌లు 9,000 ఉన్నాయని పేర్కొన్నారు. ROBలు, గేట్లు మరియు అండర్‌పాస్‌ల నిర్మాణం ద్వారా ఈ సమస్య ఇప్పుడు పరిష్కరించబడింది. స్టేషన్లు ఇప్పుడు ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ద్వారా నియంత్రణను కలిగి ఉన్నాయని ఆయన హైలైట్ చేశారు. 2004 మరియు 2014 మధ్య 837 స్టేషన్లు మాత్రమే ఈ సాంకేతికతను కలిగి ఉండగా, తరువాతి దశాబ్దంలో గణనీయమైన పెరుగుదల సంభవించింది, 2014 నుండి 2024 వరకు 2,964 స్టేషన్లు కవర్ చేయబడ్డాయి. వివిధ తయారీదారుల ఇంటర్‌లాకింగ్ సిస్టమ్‌లను పరస్పరం పనిచేసేలా చేయడానికి చర్యలు తీసుకున్నట్లు కూడా ఆయన గుర్తించారు. రైళ్ల రక్షణను ATP (ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్)గా సూచిస్తారని అశ్విని వైష్ణవ్ వివరించారు.

దాదాపు 60 ఏళ్ల కాంగ్రెస్ హయాంలో రైల్వే నెట్‌వర్క్‌కు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం లేదని ఆయన పేర్కొన్నారు. 2014లో ATPని అభివృద్ధి చేయాలని PM మోడీ నిర్ణయించుకున్నారని, KAVACH 2016లో మొదటి ట్రయల్స్‌ను నిర్వహించి, 2019లో SIL-4 సర్టిఫికేషన్‌ను పొందిందని ఆయన పేర్కొన్నారు. 2022లో, ఈ వ్యవస్థ అమలు కోసం 3,000 కి.మీ పొడవైన ప్రాజెక్ట్ ప్రారంభించబడింది మరియు 2024లో, కవాచ్ యొక్క వెర్షన్ 4.0 ఆమోదించబడింది. ప్రస్తుతం కవాచ్ యొక్క ముగ్గురు తయారీదారులు ఉన్నారని, మరో ఇద్దరు అదనంగా జోడించబడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అదనంగా, 8,000 మంది ఇంజనీర్లు శిక్షణ పొందారు మరియు ఆరు విశ్వవిద్యాలయాలు ఇప్పుడు తమ పాఠ్యాంశాల్లో కవాచ్ గురించిన విభాగాలను చేర్చాయి. కవాచ్‌ను పెద్ద ఎత్తున రూపొందించేందుకు అవసరమైన మానవ వనరులు మరియు సామర్థ్యాలు ఇప్పుడు మన వద్ద ఉన్నాయని ఆయన నొక్కి చెప్పారు. అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ రైలు ప్రమాదాలకు ప్రధాన కారణమైన ట్రాక్ వైఫల్యం చాలా ఆందోళనతో పరిష్కరించబడింది. గత 10 సంవత్సరాలలో, 26,52,000 అల్ట్రాసోనిక్ లోపాలను గుర్తించే పరీక్షలు నిర్వహించబడ్డాయి మరియు కొత్త సాంకేతికతలు కూడా చేర్చబడ్డాయి. 2013-14లో సుమారు 2,500 రైలు పగుళ్లు సంభవించాయని, అయితే 2024 నాటికి ఈ సంఖ్య కేవలం 324కి తగ్గిందని, ఇది 85% తగ్గింపును సూచిస్తుందని ఆయన హైలైట్ చేశారు. యుపిఎ హయాంలో కేవలం 2,300 ఎల్‌హెచ్‌బి కోచ్‌లు మాత్రమే ఉత్పత్తి చేయబడగా, ఎన్‌డిఎ రెండు ప్రభుత్వాలలో 37,000 కోచ్‌లు ఉత్పత్తి అయ్యాయి. కొత్త సాంకేతికతకు అనుగుణంగా, స్వదేశీ మనస్సులచే కొత్త కోచ్‌ను అభివృద్ధి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

UPA హయాంలో, సంవత్సరానికి సగటు ప్రమాదాల సంఖ్య 171 అని ఆయన ఎత్తి చూపారు. ఇది ఇప్పుడు 68% తగ్గింది, అయితే భద్రతను నిర్ధారించడానికి ఇంకా చేయవలసిన పని ఉందని మరియు ప్రతి ఒక్కరూ దీనికి కట్టుబడి ఉన్నారని ఆయన నొక్కి చెప్పారు. లక్ష్యం.

అశ్విని వైష్ణవ్ లోక్‌సభలో కాంగ్రెస్ "ఝూత్ కీ దుకాన్" (అబద్ధాల దుకాణం) ఇకపై పని చేయదని ధ్వజమెత్తారు. 2004-14 నుండి UPA హయాంలో 411,000 రిక్రూట్‌మెంట్లు మాత్రమే జరిగాయని, అయితే 2014-24 నుండి మొత్తం 502,000 రిక్రూట్‌మెంట్లు పూర్తయ్యాయని ఆయన హైలైట్ చేశారు. రైల్వే రిక్రూట్‌మెంట్ కోసం వార్షిక క్యాలెండర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. 2023-24లో భద్రతకు సంబంధించిన సమస్యలపై ఖర్చు ?98,414 కోట్లుగా ఉందని, ఈ బడ్జెట్‌లో దీని కోసం ?1,08,795 కోట్లు కేటాయించామని ఆయన పేర్కొన్నారు. రోలింగ్ బ్లాక్ సిస్టమ్ తదుపరి 26 వారాల ప్రణాళికను ప్రారంభించడం ద్వారా నిర్వహణకు ప్రాధాన్యతనిస్తుంది, సమర్థవంతమైన మరియు చురుకైన నిర్వహణకు భరోసా ఇస్తుంది. 2016లో నిబంధనలను సవరించడం ద్వారా లోకో పైలట్ల పని పరిస్థితులను మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలు - ఆఫ్-డ్యూటీ సౌకర్యాలలో మెరుగుదలలు, 558 రన్నింగ్ గదులు ఎయిర్ కండిషన్డ్ చేయబడ్డాయిబీ ఎర్గోనామిక్ సీట్లు మరియు ఎయిర్ కండిషనింగ్‌ను చేర్చడానికి 7,000 కంటే ఎక్కువ లోకో క్యాబ్‌ల అప్‌గ్రేడ్. కేరళ కేటాయింపు రూ.కి పెరిగింది. 3011 కోట్లు సగటు నుండి రూ. యూపీఏ ప్రభుత్వ హయాంలో 372 కోట్లు, తమిళనాడు కేటాయింపులు రూ. 6362 కోట్లు సగటు నుండి రూ. 879 కోట్లు. కేరళ మరియు తమిళనాడు నుండి భూసేకరణ మద్దతు ఆశించబడుతుంది. రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు తమిళనాడు నుంచి 2749 హెక్టార్ల భూమి అవసరం కాగా 807 హెక్టార్లు మాత్రమే సేకరించారు. రైల్వే విద్యుదీకరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచింది, 10 సంవత్సరాలలో 44,000 కి.మీ విద్యుద్దీకరించబడింది, అయితే 50 సంవత్సరాలలో కేవలం 20,000 కి.మీ. గత 10 సంవత్సరాలలో విద్యుదీకరణ వల్ల కలిగే ప్రయోజనాలు 600 మిలియన్ టన్నుల అదనపు సరుకు, 640 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా మరియు 400 కోట్ల కిలోల CO2 ఉద్గారాలను తగ్గించాయి, ఇది 16 కోట్ల చెట్లను నాటడానికి సమానం.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 02-08-2024


## eSANJEEVANI

కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. సెంట్రల్ గవర్నమెంట్ "మీ ఇంట్లోనే OPD గా "ఉండండి (అంటే హాస్పిటల్ కి పోనవసరం లేకుండా ఇంట్లోనే ఉండి డాక్టర్ సేవలు పొందడం) .

కేంద్ర ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ కోసం మరియు ఇతర పౌరులందరికీ ప్రత్యేకంగా ఈ పథకాన్ని ప్రారంభించింది.

పథకం పేరు eSANJEEVANI. ముఖ్యంగా రక్తపోటు, డయాబెటిస్ మొదలైన జబ్బులు గల వృద్ధులు రెగ్యులర్ మెడిసిన్ తీసుకునే వారు ఒపిడి కోసం వెంటనే ఈ సమయంలో ఆసుపత్రికి వెళ్లలేరు.

వెళదాము అన్నా ప్రమాదం ఎక్కువ. తలనొప్పి, శరీర నొప్పి వంటి చిన్న సమస్యలకు, వారు ఆసుపత్రికి వెళ్లడానికి వారు ఇష్టపడక ఇంట్లో ఉండవచ్చు.

ఇప్పుడు, వారికోసం eSANJEEVANI వెబ్‌సైట్ ఉంది, ఇది సులభమైంది. దీన్ని Google Chrome ద్వారా చేరుకోవచ్చు. ఆ వెబ్ సైట్ లో ఈ క్రింది విధంగా చెయ్యాలి.

1. రోగుల నమోదును ఎంచుకోండి.
2. మీ మొబైల్ నెం. మరియు వెబ్‌సైట్ లోకి వెళ్లడానికి OTP ను పొందండి.
3. రోగి వివరాలు మరియు జిల్లా నమోదు చేయండి.

ఇప్పుడు, మీరు ఆన్‌లైన్‌లో వైద్యుడికి కనెక్ట్ అవుతారు.

అప్పుడు, వీడియో ద్వారా, మీ ఆరోగ్య సమస్యల కోసం మీరు వైద్యుడిని సంప్రదించవచ్చు.

డాక్టర్ ఆన్‌లైన్‌లో మందులు సూచిస్తారు.

మీరు దానిని మెడికల్ షాపులో చూపించి మందులు పొందవచ్చు.

ఇది పూర్తిగా ఉచితం. క్వాక్ డాక్టర్ల బెడద ఉండదు.

ఆదివారంతో సహా ప్రతిరోజూ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు మాత్రమే ఈ సేవను ఉపయోగించవచ్చు.

అప్పుడే ఈ-కాన్సుల్టేషన్ కి తమిళనాడులోని తిరుపూర్‌కు మొదటి స్థానం లభించింది.

## శాకాంబరీ దేవిగా దర్శనమివ్వనున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** చింతపల్లిలో వేంచేసిన శ్రీశ్రీశ్రీ ముత్యాల మ్మ అమ్మవారు నేడు శాకాంబరీ దేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం నాడు అమ్మవారిని శాకాంబరి రూ పంలో అలంకరించడానికి అనేకమంది భక్తులు అమ్మ వారి ఆలయ ప్రాంగణానికి విచ్చేసి వివిధ రకాల కూర గాయలతో అమ్మవారిని అలం కరించేందుకు అత్యంత ఉత్సాహంతో, భక్తిశ్రద్ధలతో కూరగాయలతో ఆభరణా లను వారి స్వహస్తాలతో త యారు చేశారు. ఈ సంద ర్భంగా శాకాంబరీ అమ్మవా రిగా నేడు అనగా శుక్రవారం నాడు దర్శనం ఇవ్వనున్న అమ్మవారిని ఆలయంలో దర్శించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

**వేలం ప్రకటన**

**01. వేలం క్యాటలాగ్ నం. WAT-ADVT-OSD-05**

**వివరణ:** RDN పాలసీ మార్గదర్శకాల ప్రకారం 50-50 భాగస్వామ్య ప్రాతిపదికన కమర్షియల్ ప్రకటన మరియు రైల్వే సమాచారం యొక్క ప్రదర్శన కొరకు రాయగడ రైల్వే స్టేషన్‌లో 4 కేటాయించిన ప్రదేశాల వద్ద డిజిటల్ వీడియో వాల్/డిజిటల్ స్క్రీన్ యొక్క స్థాపన, ఆపరేషన్ మరియు నిర్వహణ. ఆఫర్ చేయబడిన మొత్తం స్క్రీన్ పరిమాణం = 400 చ.అ.లు.

**02. వేలం క్యాటలాగ్ నం. WAT-MaChr-011**

**వివరణ:** విశాఖపట్నం రైల్వే స్టేషన్ వద్ద రిలాక్సేషన్ చైర్ ఏర్పాటు చేయడం, ఆపరేషన్ మరియు నిర్వహణ.

పర్యటనలు / రోజులు: 1826 (క్రసం. 01 కొరకు) & 1095 (క్రసం. 02 కొరకు), లాట్ ప్రారంభ తేది & సమయం : 12.08.2024న 11.00 గం.లకు. (క్రసం. 01 & 02 కొరకు), లాట్ ముగింపు తేది & సమయం: 12.08.2024న 11.30 గం.లకు (క్రసం. 01 & 02 కొరకు), కనీస పెరుగుదల (%) : 0.2% (క్రసం. 01& 02 కొరకు).

పై ఇ-వేలం ప్రకటన యొక్క పూర్తి సమాచారం వెబ్‌సైట్ https://www.ireps.gov.in లో లభిస్తుంది.

సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ / వాల్తేరు

PR-375/P/24-25


# పరవాడలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్. జయశ్రీ కరిష్మా మాట్లాడుతూ నవజాత శిశువుకు పుట్టిన మొదటి గంటలోనే తల్లి యొక్క పసుపు రంగులోని చిక్కటి పాలు(ముర్రుపాలు )త్రాగించ వలెను. పాలు ద్వార బిడ్డకు అతి ముఖ్యమైన పోషకాలు మరియు వ్యాధి నిరోధక శక్తి లభిస్తాయి. తల్లిపాలు బిడ్డ శరీరానికి మెదడుకు పోషణను ఇస్తుంది.బిడ్డకు పాలు ఇచ్చినంత కాలం తల్లికి రొమ్ము మరియు గర్భాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి. తల్లి పాలు ఇవ్వడం వలన గర్భశయం సాధారణ స్థితికి తొందరగా వస్తుందని తల్లిపాలు బిడ్డకు శ్రేయస్సు అని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం. ఎస్. ఎస్.సాయిరాం, స్టాఫ్ నర్స్ చైతన్య , ఫార్మాసిస్ట్ విజయ కుమారి, ఎల్. టి. అన్నపూర్ణేశ్వరి, ఎం. పి హెచ్.ఎ. ఎం శ్రీనివాస్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు పిల్లలకు వరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పుట్టిన పిల్లలకు కనీసం ఆరు నెలల వరకు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, దీనివలన పిల్లలకి ఎంతో మేలు చేస్తుంతుందని ఆరిలోవ రెయిన్బో ఆసుపత్రి వైద్యులు తెలిపారు. ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ దినోత్సవం పురస్కరించుకొని ఆస్పత్రిలో వారం రోజులపాటు మహిళలకు ఉచితంగా బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ సందర్భంగా గురువారం రెయిన్బో యాజమాన్యం, వైద్య బృందం పోస్టర్ విడుదల చేసి అనంతరం విలేకరులతో మాట్లాడారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 2020-25 నాటికి పిల్లలకు విధిగా ఆరు నెలల పాటు తల్లిపాలు ఇచ్చే వారి సంఖ్య 50 శాతానికి చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అయితే 2024 నాటికి 48 శాతం చేరుకుందని ,2025 కి 50% చేరాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలకు విధిగా తల్లిపాలు ఇవ్వడం వలన వారి లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు.ఈ సమావేశంలో రెయిన్బో వైద్యులు డాక్టర్ సిహెచ్ రాగసుధ, డాక్టర్ ఎం వి ఆర్ శైలజ, డాక్టర్ నిహారిక అల్లు, డాక్టర్ శ్రీలత పులి, డాక్టర్ నలిని ఎస్ ఆస్పత్రి నిర్వాహకులు రావి శ్రీనివాసరావు, యూనిట్ హెడ్ పద్మ కుమార్, డాక్టర్ దిలీప్, మనోజ్ రెడ్డి, సత్యసాగర్ పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తికి పౌర సన్మానం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం పార్వతీపురం బెలగాం రైతు బజార్ దగ్గర ఉన్న పార్వతీపురం మున్సిపాలిటీ ఐఆర్పి డబ్ల్యూఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరాశ్రయ వసతి గృహం లో టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కోమిరి కృష్ణమూర్తి (హెడ్ కానిస్టేబుల్-1273)తాము చేస్తున్న సేవలకు మెచ్చి పార్వతీపురం మన్యం జిల్లా ఐఆర్పి డబ్ల్యూ ఏ డైరెక్టర్ శ్రీ పి.కె. ప్రకాష్ ఆధ్వర్యంలో దుస్సాలువా కప్పి, మెమెంటో అందజేసి అత్యంత ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మెన్ మంచిపల్లి శ్రీరామ మూర్తి, వైద్యులు యాల్ల. వివేక్,శ్రీవారిసేవకులు గెంబలి శ్రీరామచంద్రమూర్తి, రెడ్ క్రాస్ సభ్యులు జనార్ధన్, శ్రీనువాసు రావు,నిరాశ్రయుల వసతి గృహ సిబ్బంది గణేష్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల్లో మూగజీవాల మృత్యు ఘోష' శీర్షికకు స్పందన

### గోవులను రహదారులపై వదిలేస్తే గో శాలలకు తరలిస్తాం. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు చంద్రశేఖర్



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** దినపత్రికలో ప్రచురితమైన 'రహదారుల్లో మూగజీవాల మృత్యు ఘోష' శీర్షికకు స్పందన లభించింది. గోవులను వాటి యజమానులు ఇష్టారీతిన రహదారుల్లో వదిలిపెడితే చర్యలు తీసుకుంటామని, అటువంటి గోవులను గో శాలలకు తరలిస్తామని చింతపల్లి పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు పి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ఉదయం మండల కేంద్రంలోని గోవుల యజమానులతో సమావేశం నిర్వహించి గోవుల సంరక్షణపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గోవులను ఇష్టారీతిన వదిలిపెడితే చర్యలు తప్పవని, ఎవరైనా గోవులను రహదారులపై వదిలేస్తే అటువంటి గోవులను గో శాలలకు తరలిస్తామని హెచ్చరించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

## ఎమ్మెల్యే కె.ఎస్ఎన్ఎస్ రాజుకు హారతులతో బ్రహ్మరథం పడుతున్న మహిళలు



**చోడవరం, (విశాఖసమాచారమ్):**చోడవరం పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ఎస్ రాజు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున హారతులతో స్వాగతం పలికారు సుమారు 50 లక్షలు విలువైన రోడ్లు కాలువలు కల్వర్టులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పనులు త్వరితగతన పూర్తి చేయాలని గ్రాంట్స్ తీసుకువచ్చే బాధ్యత నాదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆ తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కందర్ప రమణమూర్తి, జనసేన నాయకులు మూలి నాయుడు, రమేష్, దేవరపల్లి వెంకట అప్పారావు, పోతల సింహాద్రి అప్పుడు, కామిరెడ్డి సూరిబాబు, సకురు కోటేశ్వరరావు, ఈర్లి శ్రీనివాస్, గొర్రె సుధాకర్, చినబాబు మాస్టారు, టీవీ రమణ, ఎంపీటీసీ రామలక్ష్మి నాయుడు, వార్డు మెంబర్లు నేమాల ధనలక్ష్మి హరి, కోటి, విస్సు, కార్తీక్, గునూరు ప్రభాకర్, బాలి బోయిన దేవుడు, ద్వారపు రెడ్డి శ్రీనివాసరావు, కుల్లాన్న, పనస రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సాయం



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం పట్టణంలో గల చలపతి స్కూల్లో 2023- 24 సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన 16 మంది విద్యార్థులకు విశాఖపట్నం కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వారు గురువారం మెరిట్ స్కాలర్షిప్ లు అందజేశారు. ఈ సందర్భంగా సీనియర్ డైరెక్టర్ ఏజె స్టాలిన్ మాట్లాడుతూ బ్యాంకు చేపడుతున్న సేవా కార్యక్రమంలోభాగంగా చోడవరం బ్రాంచ్ చెందిన ఖాతాదారుల సంతానానికి విద్యను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో మెరిట్ స్కాలర్షిప్లు అందజేశామన్నారు.

# తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం డా.పి.జగదీశ్వర రావు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్యక్షతన మరియు ముఖ్య అతిధి గా విచ్చేసిన డా.బి.సుజాత, ప్రిన్సిపాల్, రీజినల్ ట్రైనింగ్ సెంటర్ (అడ) మరియు జిల్లా ప్రోగ్రాం అధికారుల తో కలిసి తల్లి పాల వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నుండి సత్యం కూడలి మీదుగా మరల జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధి కారి వారి కార్యాలయం వరకు జరిగింది. ఈ ర్యాలీనుద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ తల్లి పాలు బిడ్డ పుట్టిన వెంటనే గంట లోపు బిడ్డకు పట్టించాలని, ఈ పాలలో కొలెస్ట్రం అను వ్యాది నిరోధక శక్తి కి సంబందించినటు వంటి విటమిన్స్ ఉంటాయని మరియు సిజేరియన్ చేయించుకున్న వారిలో కూడా ఈ తల్లి పాలను పట్టించాలని వీటితో పాటు ఆరు నెలల వరకు వీనింగ్ ఫుడ్ తినిపించాలని బిడ్డ ఎదుగుదల కు ఇవి ముఖ్యంగా ఉపయోగపడతాయని తెలియ చేసారు. ఈ తల్లి పాల వారోత్సవాలు ఆగష్టు 1 నుండి 7 వ తేది వరకు జరుగుతాయని తెలియచేసారు. తల్లిపాలకు సరిరావు మరి ఏ ఇతర పాలు. కాబట్టి తల్లిపాలకు ఏ విధంగా కూడా తక్కువగా చూడకండి. మీ బిడ్డకు ఆరోగ్యరమైన, ఆనందకరమైన జీవితాన్ని ఇవ్వండి. ఈ తల్లి పాలు త్రాగడం వలన తల్లికి రొమ్ము మరియు గర్భాశయ కాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయని తెలియ చేసారు. గర్భస్థ సమయంలో పెరిగిన బరువును తగ్గించుకోవడానికి కూడా దోహద పడుతుంది. ఈ ర్యాలీలో డా.ఎస్.జీవన రాణి, డిఎల్ఓ, డా.బి.ఉమావతి, డిపిఎంఓ, బి.నాగేశ్వర రావు, డెమో, కె.ధర్మేంద్ర, హెచ్ఈఈఓ ఐ.మనోరమ, డిపిహెచ్ఎన్ఓ రవిశంకర్, ఎంపిహెచ్ఈఓ బేగం, హెల్త్ ఎడ్యుకేటర్, నర్సింగ్ విద్యార్థులు, కార్యాలయ సిబ్బంది మరియు నాగ భూషణం, ఎంపిహెచ్ఈఓ, పాల్గొన్నారు.

# సైన్స్ ఇన్ హిస్టరీ

ఓ హిందూ తెలుసుకో.....

1. కేవలం నీటి నుంచి సంతాన ఉత్పత్తి : భీష్ముడు జననం.
2. నేతి కుండలలో పిండాల అభివృద్ధి = ఇప్పటి లిటెస్ట్ ట్యూబ్ బేబీ ల జననాలు = 100 మంది కౌరవులు ఏక కాల సంవత్సరంలో జననం.
3. పంచ భూతాలు నుంచి, అంటే గాలి, నేల, నీరు, నిప్పు, ఆకాశం నుంచి జననం :

పంచ భూతాలుంకుంతి= పాండవుల జననం..

4. ఆచార్య ద్రోణుడు, భరద్వాజ మహర్షి : లిటెస్ట్ ట్యూబ్ బేబీలు, కృపాచార్యుడు, కృపి అనే అన్నా చెల్లెళ్ళు కూడా టెస్ట్ ట్యూబ్ బేబీలే.. కానీ ఈ ఇద్దరి టెస్ట్ ట్యూబ్ పిల్లలకి పెళ్లి చేసి తద్వారా మామూలు కలయిక ద్వారా పిల్లలను కనవచ్చా లేదా అన్నది ప్రాక్టికల్ గా ప్రయోగం చేశారు..తద్వారా అశ్వత్థామ జననం..
5. ఒక మనిషి , సూర్యునిలో ఉన్న తేజస్సుని గ్రహించి సూపర్ నాచురల్ ప్రొటెక్షన్‌తో బిడ్డకు జన్మించటం : సూర్యుడు కుంతి = కర్ణుని జననం..
6. అగ్ని నుంచి వచ్చే తేజస్సు తో పిల్లలను కనటం : ద్రౌపది, దుష్టద్యుమ్నుల జననం..
7. సాధారణ మానవునికి, ఒక అసాధారణ వనితకి వివాహం : భీముడు హిడింబి = ఘటోత్కచుడు..
8. ఆడదాన్ని మగ వాడిగా మార్చటం = శిఖండి gender transformation.
9. మగ వాడిని ఆడదానిగా మార్చటం = చిత్ర రథుడు..
10. చేప కడుపున ఆడపిల్ల పుట్టటం : సత్యవతి..

ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఎన్నెన్నో ఉన్నాయి..కేవలం ఒక్క మహా భారత గ్రంథంలోనే ఇన్ని ఉంటే, మన రామాయణ, భాగవతాలు, అష్టా దశ పురాణాలు, వేదాలు ఉపనిషత్తులలో ఇంకెన్ని రహస్యాలను, ఇంకెంత విజ్ఞానం దాగి ఉందో?

ఇవేమి,నేటి సైన్స్ కి అర్థం కాని ప్రశ్నలు..కానీ ఇలాంటి ప్రయోగాలు ఇప్పుడు సాధ్యం కాకపోయినా లిలక్షల సంవత్సరాల క్రితమేలి మన భారతీయ ఋషులు ఈ ప్రయోగాలు ఎలా చేయ గలిగి విజయం సాధించ గలిగారు?

ఇప్పటి మిడి మిడి జ్ఞానం ఉన్న మనలో కొంత మంది ఫేక్ అని కొట్టి పడేస్తారు..కానీ లక్షల సంవత్సరాల క్రితం ఆ ఊహ గొప్పదే కదా?

ఈ సనాతన హైందవ ధర్మం ఒక అంతులేని సైన్స్.. అందులో పరిశోధన చేసే కొద్దీ అద్భుతాలు ఎన్నో బైటికి వస్తాయిఅని,స్వామి వివేకానంద ఎప్పుడో చెప్పారు.

కాబట్టి మనం పూజించే ప్రతి దైవం సైన్స్ కి ప్రతి రూపము. సైన్స్ ఉంది అంటే, ఖచ్చితంగా దాని existency ఉండి తీరుతుంది.

ఎన్నో లక్షల సంవత్సరాల తర్వాత పుణ్య ఫలితంగా ఈ మానవ జన్మ, అందులోనూ, భారత దేశంలో అందులోనూ హిందువుగా పుట్టటం, లిఅందులోనూ, దైవం అంటే నమ్మకం ఉన్న వాడిగా పుట్టటం, అందులోనూ త్రికరణ శుద్ధిగా సనాతన ధర్మాన్ని జీవితాంతం పాటించటం ఒక వరం..మనకి మాత్రమే దక్కిన అరుదైన వరం..

**భారతీయులారా, మిత్రులారా మీకు ఇవి తెలుసా?**

భూమి గోళాకారంలో ఉందని మొదట చెప్పింది మనమే **(ఆర్యబట్ట)**

భూమికి గురుత్వాకర్షణ శక్తిలి ఉందని మొదట చెప్పింది మనమే **(భాస్కరాచార్య)**

ప్రపంచంలో మొట్టమొదటి శస్త్ర చికిత్స చేసింది మనమే **(సుశ్రుతుడు)**

విద్యుత్ మొట్టమొదట కనిపెట్టింది మనమే **(అగస్త్యుడు)**

విమాన శాస్త్రాన్ని అందించింది మనమే **(భరద్వాజమహర్షి)**

భూకంపాలను ముందుగా ఊహించే శాస్త్రమును రాసిన **వరాహమిహిరుడు** మనవాడే

గణితం, భౌతికం, ఖనిజం శాస్త్రాల ఎన్ సైక్లోపీడియా అక్షరలక్ష రాసిన **వాల్మీకి మహర్షి** మనవాడే.


రసాయన శాస్త్రం అందించిన **నాగార్జునుడు** కాస్మోలజీ చెప్పిన **కపిలుడు.**

అణువులు గురించి వివరించిన కణాదుడు. DNA గురించి చెప్పిన **బోధిధర్మ** మేఘ శాస్త్రాన్ని చెప్పిన **అత్రి మహర్షి.**

మొదటిగా పత్తి నుండి దారాన్ని తీసి వస్త్రాలను తయారుచేసిన **ఉత్సమధుడు.**

సంగీతాన్ని (స.రి.గ. మ. ప) ప్రపంచానికి అందించిన **స్వాతి ముని** ఇలా ప్రపంచం కళ్లు తెరవకముందే మన ఋషులు ప్రపంచానికి ఎంత విలువైన విజ్ఞానాన్ని అందించారు.

# డెంగ్యూ లేకపోయినా రక్తంలో ప్లేట్‌లెట్స్ ఎందుకు తగ్గుతాయో తెల్సా..?



వర్షాకాలం అంటేనే వ్యాధులకు నిలయం. ఈ కాలంలో దోమల బెడద ఎక్కువగా ఉంటుంది. దీంతో డెంగ్యూ విజృంభిస్తుంది. డెంగ్యూ సోకినప్పుడు రోగి రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. ప్లేట్‌లెట్స్ 50 వేల కంటే తక్కువగా ఉంటే రోగి ప్రాణాలకే ప్రమాదం. కానీ ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉంటే డెంగ్యూ మాత్రమే కాదు, మరొక వ్యాధి కూడా వస్తుంది. ఈ వ్యాధిని ఇమ్యూన్ థ్రోంబోసైటోపెనియా పర్పురా అంటారు. ఈ బ్లడ్ డిజార్డర్ ప్లేట్‌లెట్స్ సంఖ్యను వేగంగా తగ్గిస్తుంది. ఈ వ్యాధికి గల కారణాలు ఇప్పటి వరకు పరిశోధకులు కనుగొనలేకపోయారు. అయితే శరీరంలోని రోగ నిరోధక వ్యవస్థలో ఏదో లోపం వల్ల ఈ వ్యాధి వస్తుందని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇమ్యునో థ్రోంబోసైటోపెనియా వ్యాధి సోకితే.. శరీరం స్వంత రోగనిరోధక వ్యవస్థ ప్లేట్‌లెట్‌లను దెబ్బతీయడం ప్రారంభిస్తుందని ముంబైలోని జస్లోక్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లోని సీనియర్ డాక్టర్ చెప్పారు. ఫలితంగా శరీరంలో ప్లేట్‌లెట్స్ పరిమాణం తగ్గడం ప్రారంభమవుతుంది. CBC, PS పరీక్షల సహాయంతో వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. కొన్ని సందర్భాల్లో డెంగ్యూ నుంచి కోలుకున్న తర్వాత ఈ వ్యాధి శరీరంలో అభివృద్ధి చెందుతుంది.

**ఏ పరీక్షల ద్వారా ఈ వ్యాధిని గుర్తించవచ్చు?**

ఒక వ్యక్తికి డెంగ్యూ లేకున్నా.. రక్తంలో ప్లేట్‌లెట్ కౌంట్ 1,00,000 కంటే తక్కువగా ఉండి, అది క్రమంగా తగ్గుతూ ఉంటే ఇమ్యునో థ్రోంబోసైటోపెనియాకు సంకేతం కావచ్చు. ఈ వ్యాధి చాలా అరుదుగా వస్తుంది. సీబీసీ రక్త పరీక్ష ద్వారా ప్లేట్‌లెట్ కౌంట్ 1,00,000 కంటే తక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మర్చిపోకూడదు. ఈ వ్యాధిని మందుల ద్వారా సులభంగా నియంత్రించవచ్చు.

**లక్షణాలు ఏమిటి?** చర్మం కింద చిన్న మచ్చలు ఏర్పడతాయి. చిగుళ్ళు, నోరు, ముక్కు నుంచి రక్తస్రావం. శరీర అవయవాల్లో నొప్పి లేదా వాపు. మోకాలు లేదా మోచేయి, కీళ్ల గాయాలు. అన్ని వేళలా అలసిపోయినట్లు అనిపించడం. పీరియడ్స్ సమయంలో అధిక రక్తస్రావం.

**ఎలా చికిత్స చేయాలి?** ఈ వ్యాధి రోగనిరోధక వ్యవస్థకు ఆటంకం కలిగించడం వల్ల వస్తుంది. దీనిని నివారించడానికి ప్రత్యేక చికిత్స లేనప్పటికీ, ఈ వ్యాధిని సులభంగా నియంత్రించవచ్చు. శరీరంలో ప్లేట్‌లెట్స్ తక్కువగా ఉన్న సంకేతాలు కనిపిస్తే రక్త పరీక్ష చేయించుకుని వైద్యుడిని సంప్రదించాలి.

# వాము తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు



సాంప్రదాయ భారతీయ వంటకాలు, ఆయుర్వేద వైద్యంలో వామును ఉపయోగిస్తుంటారు. ఇవి యాంటీ బాక్టీరియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ ప్రభావాలను కలిగి ఉన్నాయి. ఫలితంగా పెప్టిక్ అల్సర్‌లకు చికిత్స చేయడంలో, రక్తపోటు, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో మేలు చేస్తుంది. వామును ఆహారంలో తీసుకుంటే కలిగే ఫలితాలు ఏమిటో తెలుసుకుందాము. వాము శక్తివంతమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ లక్షణాలను కలిగి ఉంటాయి. డయాబెటిస్‌తో బాధపడుతుంటే, వాము తీసుకోవడం ప్రయోజనకరంగా ఉంటుంది. వాము చూర్ణంతో చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలు తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.అధిక రక్తపోటును తగ్గించే గుణం వాములో వుందని చెబుతున్నారు. వాము దగ్గు నుండి ఉపశమనం కలి గిస్తాయని కొన్ని ఆధారాలు సూచిస్తున్నాయి. గర్భిణీలు, పాలిచ్చే స్త్రీలు వామును తీసుకోవడాన్ని దూరంగా పెట్టాలి.

# జుట్టు రాలడానికి కారణమయ్యే మీ అలవాట్లు



అందమైన జుట్టు కావాలనే కోరికతో మనం తరచూ ఇలాంటి పనులు చేస్తుంటాం, జుట్టుకు మేలు చేసే బదులు, జుట్టు పాడవుతుంది. దెబ్బతిన్న జుట్టు చాలా సున్నితంగా ఉంటుంది కాబట్టి, అది విరిగిపోతుంది. జుట్టు పల్చబడటం అనేది సాధారణంగా స్త్రీలలో కనిపిస్తుంది కానీ పురుషులు జుట్టు రాలడం వల్ల బట్టతల వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

ఈ సమస్యను తీవ్రంగా పరిగణించడం ముఖ్యం. జుట్టు రాలడానికి కారణమయ్యే కొన్ని రోజువారీ అలవాట్ల గురించి ఇక్కడ మేము మీకు చెప్పబోతున్నాం.

**తలకు షాంపూ పెట్టడం లేదు**

చాలా మంది జుట్టును షాంపూతో తలస్నానం చేసినప్పుడు, జుట్టు పొడవుకు మాత్రమే షాంపూ వేస్తారు. కానీ గుర్తుంచుకోండి, జుట్టు యొక్క అంతర్గత శుభ్రపరచడం బాహ్యమైనదిగా ముఖ్యమైనది. వాస్తవానికి, మీ తలపై చిన్న వెంట్రుకల కుదుళ్ళు ఉన్నాయి, వాటి కింద నూనెను తీసుకువచ్చే సేబాషియస్ గ్రంథులు ఉన్నాయి. ఈ నూనెను సెబమ్ అంటారు. మీ స్కాల్ప్ మరియు జుట్టు ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఇది అవసరం. కానీ వాటిని క్రమం తప్పకుండా శుభ్రం చేయకపోతే జుట్టులో మురికి పేరుకుపోతుంది. ఇది ముందుకు వెళ్లి చుండ్రు మరియు దురదకు కారణమవుతుంది.

**జుట్టు కడిగిన తర్వాత కండీషనర్‌ను దాటవేయడం**

సన్నని మరియు గిరజాల జుట్టు త్వరగా చిక్కుకుపోతుంది మరియు వాటిని విడదీయడం ద్వారా నాట్లు ఏర్పడతాయి. ఈ ప్రక్రియలో చాలా జుట్టు రాలిపోతుంది. అటువంటి పరిస్థితిలో, జుట్టును కడిగిన తర్వాత కండీషనర్ చేయడం అవసరం. దీంతో జుట్టు సిల్కీగా, మృదువుగా మారుతుంది. మరియు వాటిని పరిష్కరించడానికి ఎక్కువ శ్రమ అవసరం లేదు.

**జుట్టు బ్రష్**

ఒక పదునైన చేతితో తడి జుట్టు మీద టవల్ ఉపయోగించడం వల్ల మీ జుట్టు చాలా బలహీనంగా మారుతుంది మరియు దీని కారణంగా జుట్టు రాలవచ్చు. బదులుగా, రుద్దడం మరియు తుడవడం ద్వారా, జుట్టు యొక్క పై పొరను క్యూటికల్ అని పిలుస్తారు,ఇది గరుకుగా మారుతుంది. దీని కారణంగా, జుట్టు పొడిగా మారుతుంది మరియు విరిగిపోతుంది. అందుకే జుట్టు కడుక్కున్నప్పుడల్లా రుద్దుతూ టవల్ ఉపయోగించకండి. అయితే వాటిని సహజ గాలిలో ఆరనివ్వండి.

**తడి జుట్టు తుడవడం**

తడి వెంట్రుకలను దువ్వడం వల్ల జుట్టు బలహీనంగా మారుతుంది మరియు సులభంగా విరిగిపోతుంది. దీనితో పాటు, జుట్టు వంకరగా ఉంటే సమస్య మరింత పెరుగుతుంది. దీని వల్ల జుట్టు విపరీతంగా విరిగిపోతుంది మరియు చాలా ఉబ్బినట్లుగా మారుతుంది. అందుకే మీ జుట్టును కడిగిన తర్వాత లేదా ఎక్కువ చెమట పట్టిన తర్వాత ఎప్పుడూ దువ్వకండి. అలా కాకుండా, జుట్టును బాగా ఆరిన తర్వాత మాత్రమే దువ్వండి.

**వెచ్చని నీటితో జుట్టు కడగడం**

వేడి నీటిని నిరంతరం వాడటం వల్ల తల పొడిబారడం వల్ల దురద మరియు చుండ్రు వస్తుంది. ఎందుకంటే వేడి నీరు హైడ్రోజన్ బంధాలను విచ్ఛిన్నం చేస్తుంది, దీని వలన జుట్టు 18% వరకు ఉబ్బుతుంది. అందుకే, మీరు కూడా మీ జుట్టును వేడి నీళ్లతో కడుక్కుంటే, ఈరోజు నుంచే ఈ అలవాటును మార్చుకోండి.

**హెయిర్ డ్రైయర్ మరియు స్ట్రెయిట్‌నర్‌లను ఎక్కువగా ఉపయోగించడం**

హెయిర్ డ్రైయర్ మరియు స్ట్రెయిట్‌నర్‌లను ఎక్కువగా ఉపయోగించడం వల్ల మీ జుట్టు సహజ సౌందర్యాన్ని దూరం చేస్తుంది మరియు వాటిని గరుకుగా మార్చుతుంది. ఎందుకంటే, వాటి నుండి వెలువడే వేడి మీ జుట్టు యొక్క మూలాలను దెబ్బతీస్తుంది మరియు జుట్టు చివర్లను కూడా చీల్చేలా చేస్తుంది. అందుకే కనీసం వీటిని వాడండి.

# మందులు వేసుకోకుండానే మధుమేహాన్ని ఎలా తగ్గించుకోవాలి




మధుమేహాన్ని అదుపులో ఉంచుకుంటే తప్ప పూర్తిగా అది నయం కాదు. కానీ ఇన్సులిన్ లేదా మందుల అవసరం లేకుండా కూడా మధుమేహాన్ని తరిమికొట్టవచ్చు. మందులు లేకుండా మధుమేహాన్ని నియంత్రించాలనుకుంటే జీవనశైలిలో 5 మార్పులు చేసుకుంటే చాలు.

**ఆరోగ్యకరమైన ఆహారం**

మధుమేహ వ్యాధిగ్రస్తులు చేయాల్సిన పని ముందుగా ఆహారంలో మార్పులు చేసుకోవడం. కొందరు వ్యక్తులు తమ ఆహారాన్ని మార్చుకోవాలని చెబితే పెద్దగా మార్పులు చేయరు. రుచికరమైన ఆహారాన్ని తినలేమని అనుకుంటారు. మీరు ఆరోగ్యకరమైన జీవనసైలిని అభివృద్ధి చేసుకోవడానికి ముందుకు చేయాల్సిన పని ఆహారాన్ని ఎంచుకోవడం. రక్తంలో చెక్కెరను పెంచే ఆహారాలు తినకూడదు. అలాగే ఫైబర్ ఎక్కువగా ఉన్న ఆహారాలను తీసుకోవాలి. కూరగాయలు తినాలి. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఆహారాలు తినడం మంచిది. అలాగే ఆహారాన్ని మితంగా తినాలి.

**రోజూ వ్యాయామం చేయాలి**

రక్తంలో చెక్కెరను అదుపు చేయడంలో వ్యాయామం కీలక పాత్ర పోషిస్తుంది. వ్యాయామం ఇన్సులిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది. వారానికి 150 నిమిషాల పాటు రోజుకు 30 నిమిషాలు వ్యాయామం చేయాలి. వ్యాయామం చేయడం వల్ల మధు మేహం అదుపులో ఉండటమే కాకుండా బరు వును కూడా నియంత్రించవచ్చు.

**ఆరోగ్యకరమైన శరీర బరువు**

అధిక బరువుతో ఉన్న వారు క్రమంగా బరువు తగ్గడంపై దృష్టి పెట్టాలి. దీని వల్ల శరీరంలో చక్కెర స్థాయిలు తగ్గడానికి సహాయపడుతుంది. ఆహారం, వ్యాయామం వల్ల బరువు తగ్గవచ్చు.

**మానసిక ఒత్తిడిని నియంత్రించుకోవాలి**

మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలి. మానసిక ఒత్తిడి పెరిగితే మధుమేహం మాత్రమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. కాబట్టి మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలి. రోజూ కంటినిండా నిద్రపోవాలి. వృత్తి జీవితం, వ్యక్తిగత జీవితం మధ్య సమతుల్యతను కాపాడుకోవాలి. ధ్యానం, యోగా సాధన చేయడం వల్ల మానసిక ఒత్తిడిని నియంత్రించుకోవచ్చు.

**నీళ్లు బాగా తాగాలి**

నీరు పుష్కలంగా తాగాలి. రోజుకు 8 గ్లాసుల నీరు తాగడం అలవాటు చేసుకోవాలి. దాహం వేయకపోయినా కొద్దిగా అయినా తాగుతూ ఉండాలి. దీని వల్ల కిడ్నీలు బాగా పని చేయడంతోపాటు రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయపడుతుంది.

# కొబ్బరినూనెని జుట్టుకే కాదు చర్మ సౌందర్యానికి కూడా ఉపయోగించుకోవచ్చు!



కొబ్బరితో ఎన్నో ఆరోగ్యకరమైన ప్రయోజనాలు ఉన్నాయి. రోజూ కొబ్బరి తినడం వల్ల శరీరానికి చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అలాగే కొబ్బరి నూనెని కేవలం జుట్టుకు మాత్రమే కాకుండా ముఖానికి రాయడం వల్ల కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా. రాత్రి పడుకునే ముందు ముఖానికి కొబ్బరి నూనె రాయడం వల్ల వివిధ రకాల చర్మ సమస్యలకు చెక్ పెట్టవచ్చు. కొబ్బరినూనెలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ లినోలిక్ యాసిడ్, విటమిన్ ఎఫ్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ చర్మానికి సహజ మాయిశ్చరైజర్ గా పని చేసి, చర్మాన్ని కాంతివంతంగా చేస్తుంది.

కొబ్బరి నూనెను పొడి, సాధారణ చర్మం ఉన్న వాళ్లు మాత్రమే ఉపయోగించాలి. జిడ్డులాగా చర్మం ఉన్న వాళ్లు ఈ నూనెను ఎట్టి పరిస్థితుల్లోనూ ముఖానికి రాయకూడదు. కొబ్బరి నూనెతో ముఖ సౌందర్యం రెట్టింపు అవుతుంది. రోజూ రెండు చుక్కల కొబ్బరి నూనె ముఖం, మెడకి రాయడం వల్ల స్కిన్ హైడ్రేట్ గా ఉంటుంది కొబ్బరి నూనెను చర్మంపై ఉపయోగించే ముందు కొన్ని విషయాలను గుర్తించుకోవాలి. ఎల్లప్పుడూ వర్జిన్ కొబ్బరి నూనెను మాత్రమే ఉపయోగించుకోవాలి. అలాగే కొబ్బరి అంటే అలర్జీ ఉన్నవారికి కొబ్బరి నూనెతో కూడా అలర్జీ రావచ్చు. సున్నితమైన చర్మ ఉన్న వారు కూడా కొబ్బరి నూనెను ఉపయోగించడం హానికరం కొబ్బరి నూనెను రోజూ ముఖానికి రాయడం వల్ల నల్లమచ్చలకు చెక్ పెట్టవచ్చు. రోజూ కొబ్బరినూనె రాయడం వల్ల చర్మం టోన్ తెలికపడుతుంది. కొబ్బరి నూనె రోజూ రాసుకోవడం వల్ల చర్మం నల్లగా అవుతుందని, కొందరు అంటూంటారు కానీ ఇది కేవలం అపోహ మాత్రమే.

# రాత్రి వేళ డిన్నర్ ఎందుకు మానకూడదు



ప్రపంచంలో ఏ మూలన ఎక్కడున్నా ప్రతి ఒక్కరి ఆహరపు అలవాటు ఒక్కటే. ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మధ్యాహ్నం, రాత్రి భోజనం. తినే ఆహారంలో తేడా ఉంటుందేమే గానీ రోజుకు మూడు పూట్ల తినడం ప్రపంచమంతా ఒకటే అలవాటు. జీవనచక్రం ఆలా ఉంటుంది అందుకే ఈ అలవాటు. ఈ జీవనచక్రం గతి తప్పితేనే వివిధ రకాల సమస్యలు ఉత్పన్నమౌతుంటాయి.

ఆధునిక జీవితంలో ఎంత బిజీగా ఉన్నా ఉదయం, మధ్యాహ్నం, రాత్రి తప్పకుండా తినాల్సిందే. శరీరానికి అవసరమైన పోషకాలు ఎప్పటికప్పుడు అందించేందుకు ఈ ప్రక్రియ దోహదపడుతుంది. తినే ఆహారంలో తేడా ఉన్నా..సమయానికి మాత్రం తప్పకుండా తినాల్సిందే. కొంతమంది డైటింగ్ పేరు చెప్పో లేదా మరే ఇతర కారణంతోనే రాత్రి డిన్నర్ మానేస్తుంటారు. ఇది ఆరోగ్యానికి ఏ మాత్రం మంచిది కాదు. దీనివల్ల ప్రతికూల పరిణామాలుంటాయి. పనిలో పడి లేదా పనితో అలసిపోయి రాత్రి భోజనం చేయకుండా అలానే పడుకుండిపోతుంటారు. ఇంకొందరైతే రాత్రి వేళ భోజనం మానేసి డైటింగ్ చేస్తే బరువు తగ్గుతామనే ఆలోచనలో ఉంటారు. ఇది పూర్తిగా తప్పు. మంచి అలవాటు కానే కాదు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. రాత్రి డిన్నర్ స్కిప్ చేస్తే కలిగి దుష్పరిణామాల గురించి తెలుసుకుందాం.

కారణం ఏదైనా సరే రాత్రి వేళ డిన్నర్ స్కిప్ చేయడం ఆరోగ్యానికి మంచిది కాదు. ముఖ్యంగా రాత్రి పూట ఏం తినకుండా పడుకుంటే అర్ధరాత్రి సమయంలో ఆకలి మొదలౌతుంది. దాంతో రోజుకు కావల్సిన 7-8 గంటల ప్రశాంత నిద్ర కరువౌతుంది. ఫలితంగా మరుసటి రోజు తీవ్రమైన అలసట, నీరసం ఆవహిస్తాయి. అందుకే డిన్నర్ వదలడం మంచిది కాదు. రాత్రి డిన్నర్ స్కిప్ చేస్తే బరువు తగ్గిపోతామని భావించడం సరైంది కాదంటున్నారు ఆరోగ్య నిపుణులు. బరువు తగ్గే విషయం పక్కనబెడితే శరీరంలో అవసరమైన పోషకాలు ఎప్పటికప్పుడు అందకుండా ఉంటాయి. పోషకాల లోపం కూడా ఏర్పడవచ్చు. దీంతోపాటు ఎసిడిటీ, గ్యాస్ వంటి సమస్యలు ఉత్పన్నం కావచ్చు. శరీరం పనితీరుపై ప్రభావం పడుతుంది. రోజూ అదే పనిగా డిన్నర్ మానేయడం వల్ల చాలా రకాల అనారోగ్య సమస్యలు ఎదురౌతాయి. ఒక్కోసారి సమయం లేదనే కారణంతో వంట వండలేక రాత్రి పూట డిన్నర్ మానేస్తుంటారు. రాత్రి భోజనం అనేది చాలా అవసరం. ఇది లేకపోతే వివిధ రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా శరీరానికి కావల్సిన ఎనర్జీ లభించదు. అందుకే ఒక్కపూట రాత్రి భోజనం మానేసినా ఆ ప్రభావం మరుసటి రోజు తప్పకుండా పడుతుంది.

# కలబందతో అందమే కాదు ఆరోగ్యం కూడా



కలబందలో ఎన్నో రకాల ఔషధ గుణాలు ఉన్నాయి. ఈ కారణంగానే అనేక కాస్మటిక్స్ తయారీలో కలబందను వాడతారు. ఇంకా చాలా మంది హోమ్ రెమెడీ రూపంలో కూడా కలబందను తీసుకుంటారు. అయితే కలబంద కేవలం అందానికే కాక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. మన శరీరానికి కావాలసిన పోషకాలు కూడా ఇందులో ఉన్నాయి.

**విటమిన్లు:** కలబందలో విటమిన్ ఎ, సి, ఇ.. కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి అనేక మినరల్స్ ఉన్నాయి. ఇంకా కలబందలో యాంటీఆక్సిడెంట్లు కూడా ఉన్నాయి. ఇవి శరీర ఆరోగ్యం స్థిరంగా ఉండడానికి ఉపయోగపడతాయి.

**జీర్ణక్రియ:** కలబందలోని ఎంజైములు పోషకాల శోషణ ప్రక్రియను మెరుగుపరచడంలో ఉపయోగకరంగా ఉంటాయి. ఇంకా ఇందులోని ఇన్ఫ్లమేటరీ లక్షణాలు మలబద్ధకం, అజీర్తి వంటి సమస్యలను తగ్గిస్తాయి.

రోగనిరోధక శక్తి: కలబందలోని విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచి సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ కల్పించడంతో సహాయపడతాయి.

**బరువు తగ్గడం:** ముందుగా చెప్పుకున్నట్లు కలబంద జీర్ణవ్యవస్థ పనితీరు ను మెరుగుపరుస్తుంది. ఇది పరోక్షంగా బరువు తగ్గేలా ప్రభావితం చేస్తుంది.

ఎముకల దృఢత్వం: కలబందలోని కాల్షియం ఎముకల పటిష్టతకు చాలా అవసరమైన పోషకం. ఇది మీ ఎముకలను బలోపేతం చేస్తుంది.

# ఈజీగా వంటింటి చిట్కాలు



వంటగదిలో ఆడవారికి పని త్వరగా అవ్వాలంటే కొన్ని కిటుకులు పాటించాల్సిందే. లేకపోతే కిచెన్ లో పనులు అంత సులభంగా అవ్వవు. ముఖ్యంగా సీజన్ల బట్టి ఆయా జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలి. అలాగే వంటలు టేస్టీగా రావాలన్నా కూడా చిట్కాలు పాటించాల్సిందే.

వంటగదిలో బంగాళా దుంపలు, ఉల్లిపాయలు ఒకే దగ్గర స్టోర్ చేస్తే అవి త్వరగా పాడయ్యే ఛాన్స్ ఉంది. ఈ రెండింటిని ఒకే దగ్గర స్టోర్ చేస్తే వాయువులను రిలీజ్ చేస్తాయి. దీనివల్ల త్వరగా పాడయ్యే అవకాశాలు ఉన్నాయి. అలా కాకుండా ఉండాలంటే విడివిడిగా స్టోర్ చేయాలి.

వర్షాకాలం, వింటర్ సీజన్ లలో మసాలా పదార్థాల్లో తేమ వస్తుంటుంది. దీంతో అచ్చులు ఏర్పడతాయి. ఇలా కాకుండా ఉండాలంటే మసాలా డబ్బాల్లో కాస్త రాళ్ల ఉప్పు వేయాలి. ఇలా చేస్తే సోడియం క్లోరైడ్ తేమని గ్రహిస్తుంది. దీని వల్ల మసాలా పదార్థాలు తడవకుండా ఉంటాయి.

పచ్చిమిరపకాయల్ని కాసింత పసుపుతో చేర్చి డబ్బాల్లో కానీ సీసాల్లో కానీ నిలవ చేస్తే ఎరుపు రంగు మారకుండా ఉంటాయి.

ఉప్పు జాడీలో రెండు పచ్చిమిరపకాయలు వేస్తే.. వర్షాకాలంలో ఉప్పు చెమ్మచేరి నీరు కారిపోకుండా ఉంటుంది.

పెరుగు పుల్లగా అవ్వకుండా ఉండాలంటే.. పెరుగులో కొబ్బరి ముక్కను వేసి చూడండి.

వెల్లుల్లి రేకులను సులువుగా తీయాలంటే వాటిని ఎండలో కొద్దిసేపు ఉంచండి.

దోసెల పిండిలో ఒక కప్పు సగ్గుబియ్యం కూడా వేసి రుబ్బితే, దోసెలు చిరగకుండా పల్చగా వస్తాయి.

కోడిగుడ్లు ఉడికించే నీళ్ళలో కాస్త ఉప్పు వేసినా, ఉడికించిన వెంటనే గుడ్లను చన్నీళ్లలో వేసినా పెంకు సులభంగా వస్తుంది.

అలాగే నిమ్మరసం ఎక్కువగా రావాలంటే ముందుగా 20 సెకన్ల పాటు మైక్రోవేవ్ లో ఉంచండి. ఇది నిమ్మకాయని మృదువుగా చేస్తుంది. దీంతో రసం బాగా వస్తుంది.

## 371 రోజులు విజయవంతంగా కొనసాగిన 10రూపాయల భోజనాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో, వాల్తేర్ రాయల్ రౌండ్ టేబుల్ సంస్థ వారు 371 రోజులుగా దూర ప్రాంతాల నుండి వచ్చిన పేషంట్ల సహాయకులకు 10 రూపాయలకే నాణ్యమైన, శుభ్రమైన భోజనాన్ని అందిస్తున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ, ఆంధ్ర (ఉమ్మడి రాష్ట్రాల) ఛైర్మన్ మక్సుద్ అహ్మద్ గారు మాట్లాడుతూ , మా రౌటేబుల్ సంస్థ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా, సంస్థ సభ్యుల సహకారంతో గోషా హాస్పిటల్ లో దూర ప్రాంతాల నుండి వస్తున్న పేషంట్ల సహాయకులకు నారాయణ సేవను అందించాలని ఈ భోజనాలను పంపిణీ చేస్తున్నామని తెలియచేశారు. ఈ భోజనం తయారు చేయడానికి 50 రూపాయలు ఖర్చవుతుందని, కేవలం పేషంట్ల సహాయకులకు సేవలందించాలని ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక కలయిక



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ సి.ఎం.ఎ. జహీర్ అహ్మద్, వాల్తేర్ రాయల్ రౌండ్ టేబుల్ సంస్థ ఆంధ్ర, తెలంగాణ( ఉమ్మడి రాష్ట్రాల) ఛైర్మన్ మక్సుద్ అహ్మద్, ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో, హైటెక్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శ్రీ మహమ్మద్ యాసీన్( బాబ్జి), క్యాప్ కోఆర్డినేటర్. రాజు ఆధ్వర్యంలో, ఆగస్టు 3 వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల వరకు ఓల్డ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర, ఫెర్రీ రోడ్డు, పొట్టి శ్రీరాములు కళ్యాణ మండపంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ వైద్య శిబిరంలో కంటికి సంబంధించిన వ్యాధులకు తనిఖీలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయబడును. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాం.

## అమరజీవి కామ్రేడ్ జగన్నాధం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** కామ్రేడ్ పెంటకోట జగన్నాధం 4వ వర్ధంతి సందర్భంగా సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఆర్.శంకరావు, అనకాపల్లి మండల నాయకులు కె.తేల్లయ్యబాబులు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్.శంకరరావు మాట్లాడుతూ పెంటకోట జగన్నాధం గారు జీవితాంతం ఎర్రజెండా నీడలో కార్మిక, కర్షక అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిషలు కృషి చేశారన్నారు. 84 సంవత్సరాల వయస్సులో కూడా యువకులతో కలిసి ఉద్యమాల్లో పనిచేయటం ఆయన నిబద్ధతకు నిదర్శమని కొనియాడారు. అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో కార్మిక-కర్షక ఉద్యమాలను నిర్వమించడమే కాకుండా మహిళా ఉద్యమానికి సహకారం అందించేవారన్నారు. ఆయన భార్య కామ్రేడ్ చిట్టమ్మడును ప్రోత్సహించి మహిళా సంఘానికి నాయకత్వం వహించే స్థాయికి చేరుకొనేటట్లు వెన్నుతట్టారు. ఎరువుల కొరత సమయంలో గొడౌన్స్ బద్దలుకొట్టి రైతులకు ఎరువులు పంపిణీ చేయించారని, కరువు, వరదల కాలంలో పేద ప్రజలకు సహాయ, సహకారాలు అందించి సేవా కార్యక్రమాలు నిర్వహించేవారన్నారు. గ్రామీణ ప్రాంతంలో సిపిఎం పార్టీ విస్తరణకు కృషిచేశారన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు, నాయకులు కె.ఈశ్వరరావు, పి.చలపతి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత టెట్ శిక్షణ ప్రారంభం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ, విన్నెక్స్ కోచింగ్ సెంటర్ సంయుక్త నిర్వహణలో బ్రాహ్మణ డీఎస్సి అభ్యర్థులకు ఉచిత టెట్ శిక్షణ ప్రారంభించారు. త్వరలో జరుగబోయే మెగా డీఎస్సీ కొరకు టెట్ అర్హత పరీక్షను నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. ఈ ఉచిత శిక్షణను విద్యాశాఖ విశాఖ పట్నం ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ బి. విజయభాస్కర్ ప్రారంభించారు.

వినెక్స్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అయన నిరుద్యోగుల భవిష్యత్ కోసం బ్రాహ్మణ సంస్థలు చేస్తున్న కృషిని అభినందించారు.

అయన మాట్లాడుతూ హాజరై స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న ఈ విధమైన శిక్షణ శిబిరాలను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ఉత్తమ శిక్షణ తప్పని సరి గా మారిందన్నారు.

వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కావూరు చరణ్ కుమార్ మాట్లాడుతూ ఎటువంటి రిజర్వేషన్లు లేక, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్న బ్రాహ్మణ సామాజిక వర్గం అభ్యర్థులకు వెన్నంటి నిలిచేందుకు తమ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ఈ విధమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే దాదాపుగా ఒలింపిక్ పోటీల్లో పతాకం సాధించడానికి కృషి చేసినట్టు పోరాటం చేయాలన్నారు. డీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న బ్రాహ్మణ అభ్యర్థులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వినెక్స్ సంస్థల అధినేత శ్రీనివాస్, వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ సభ్యులు కేశాప్రగడ నరసింహామూర్తి, సునీల్ మహంతి, వేదుల హనుమంతరావు, కాశీభట్ల నాగభూషణం, సోమయాజులు, శంకర్ నీలు భాగవతుల, ఆంధ్ర ప్రదేశ్ బ్రాహ్మణ ఐక్య వేదిక కన్వీనర్, డి ఎన్ ఎస్ మీడియా అధిపతి శాయిరామ్ సివిఎస్, మరియు అధిక సంఖ్యలో డీఎస్సీ అభ్యర్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణ పాల్గొనే ఆసక్తి, అర్హత ఉన్నవారు ఫోన్ నెంబర్ 9246625822 ను సంప్రదించ వచ్చు అని చరణ్ కుమార్ తెలిపారు.

# స్కీమ్ వర్కర్ల సమస్యలను వెంటనేపరిష్కరించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న ఆశ, అంగన్వాడి, మధ్యాహ్నం భోజనం పథకం, వివో ఏ, ఆర్పి, నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న మహిళా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రామిక మహిళ సమన్వయ కమిటీ కన్వీనర్ పి. మణి మాట్లాడుతూ గత సంవత్సరంలో ఎన్నికలకు ముందు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులు 42 రోజులు పాటు సమ్మె చేశారని, ఈ సందర్భంగా ప్రభుత్వం వీళ్ళకి గ్రాడ్యుటి, రిటైర్మెంట్ బెనిఫిట్స్, జీతాలు పెంపుదల వంటి సమస్యలపై హామీ ఇచ్చిందని, దానికి సంబంధించిన జీవోలను ఇంకా ఇవ్వలేదని చంద్రబాబు నాయుడు తన ఎన్నికల మేనిఫెస్టోలో మీరు జీతభత్యాలు పెంచుతానని పేర్కొన్నారని, కావున నూతన ప్రభుత్వం తక్షణమే వీరి సమస్యలను పరిష్కరించాలని కోరారు. వీరితో పాటు ఆశ వర్కర్స్ కూడా పెద్ద ఎత్తున పోరాడారని ప్రభుత్వం వీరి తో చర్చలు జరిపిందని వీరి సమస్యలపై హామీ ఇచ్చిందని తెలిపారు. మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేస్తున్న కార్మికులకు కేవలం 3000 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారని మీరు స్కూల్స్ గుడ్లు ఉడకబెట్టేందుకు మరియు అంబలి చేయడానికి అదనంగా డబ్బులు చెల్లించటం లేదని, గ్యాస్ కూడా సరఫరా చేయడం లేదని తెలియజేశారు. ఆర్పీలుగా ఉన్నవారికి మూడు సంవత్సరాల కాలపరిమితి సర్క్యులర్ ను రద్దు చేయాలన్నారు. అలాగే మహిళలు పనిచేస్తున్న అన్ని చోట్ల లైంగిక వేధింపుల నిరోధక అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

స్కీం వర్కర్స్ లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వీరికి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎం. వెంకటలక్ష్మి, అర్బన్ అధ్యక్ష, కార్యదర్శులు నూక రత్నం కృపాలు, ఆశ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ పద్మ వి మేరీ కోశాధికారి సీతారత్నం తదితరులు పాల్గొన్నారు.

# 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి', ఆగస్టు 5 నుంచి జీ తెలుగులో సరికొత్త ధారావాహిక!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియల్ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. నిండు నూరేళ్ళ సావాసం, జగద్ధాత్రి, మా అన్నయ్య, మేఘసందేశం వంటి సీరియల్స్ ఆరంభం నుంచే అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న తరుణంలో మరో ఆసక్తికరమైన కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి'. నమ్మకద్రోహానికి బలైన ఇద్దరు వ్యక్తుల జీవితమే ఇతివృత్తంగా తెరకెక్కుతున్న ఈ సీరియల్ ఆకట్టుకునే కుటుంబ కథగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

తండ్రీకూతుళ్ల బంధం, భార్యాభర్తల అనుబంధం మధ్య ఉద్వేగభరితంగా సాగే సరికొత్త సీరియల్ 'కలవారి కోడలు కనకమహాలక్ష్మి' ఆగస్టు 5న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే!

కూతురు భవిష్యత్తు కోసం ఆరాటపడే తండ్రి, ఆయన సంతోషం కోసం పాటుపడే కూతురు, తండ్రి కోరికను గౌరవించడం తప్ప మరో కల లేని కనకమహాలక్ష్మి కథే ఈ సీరియల్. తండ్రి కోరికమేరకు డిగ్రీ పూర్తి చేసిన కనకమహాలక్ష్మి ఓ దుష్టపన్నాగానికి బలైపోతుంది. అదే ఆమె జీవితాన్ని తలకిందులు చేస్తుంది. మరోవైపు బాధ్యతాయుతమైన కొడుకుగా ఉన్న విష్ణు విహారి జీవితం నమ్మకద్రోహానికి బలవుతుంది.

విష్ణు విహారిని కలుసుకున్న కనకమహాలక్ష్మి జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది. అనూహ్యంగా జరిగే వివాహంతో ఇద్దరి జీవితాలు ముడిపడతాయి. ప్రేమ, పెళ్లి, విధి నడుమ సాగే కథ ఉత్కంఠరేపే మలుపులతో ఆకట్టుకుంటుంది. విధిని ఎదిరించి కనకం, విష్ణు వారి జీవన ప్రయాణంలోని అడ్డంకులను ఎలా ఎదుర్కొంటారు? అనేది తెలియాలంటే కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ తప్పకుండా చూడాల్సిందే!

# ఔషధ గుణాలు కలిగిన మొక్కలు నాటి పెంచుదాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, పక్షులు గూళ్ళు పెట్టుకునే మొక్కలు, దేశీయ కూరగాయలు, ఆకుకూరలు మొక్కలు నాటి పెంచుదాం అని వి ఎస్ కృష్ణా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ విజయబాబు,ఈ మేరకు గురువారం వి.ఎస్. కృష్ణా డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటిన అనంతరం ఆయన మాట్లాడారు. భవిష్యత్తు తరాల కోసం సామాజిక వనాలు పెంచుదామన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి కృషి చెయ్యాలి అని కోరారు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రకృతి ఆధారిత వ్యవసాయం ఎంతో అవసరం అన్నారు. అందుకే తమ విద్యా సంస్థలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ, వనమాలి ఎన్జీవో ల సహకారం తో వనాలు పెంచుదాం అని, దేశీయ విత్తన నిధి ఏర్పాటు చేస్తాం అన్నారు. జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత గా చేపట్టాం, ఒక అరుదైన జీవవైవిధ్య వనాన్ని పెంచుతున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో వనమాలి సంస్థ ప్రతినిధులు మళ్ళా సరిత, ఎ అరుణ, వి ఎస్ కృష్ణా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి జయ, టీచింగ్ ఫ్యాకల్టీ డాక్టర్ బి చంద్రమౌళి, డాక్టర్ పి స్వామి నాయుడు, డాక్టర్ వి పద్మజ, డాక్టర్ ఎం హెచ్ ఇ పుష్పలత, డాక్టర్ జిఆర్ఎన్ఎస్ సుజాత గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, పలువురు విద్యార్థులు మాట్లాడారు.

## లక్ష వినాయక ప్రతిమలతో పర్యావరణహిత వినాయక చవితి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** లక్ష వినాయక ప్రతిమలతో పర్యావరణహిత వినాయక చవితిని విశాఖ మహానగరంలో చేద్దామని భారత కిసాన్ సంఘ్ జలగం కుమారస్వామి నిర్వహిస్తామన్నారు. శివాజీ పాలెం లోని ప్రకృతి ఆధారిత రైతు సంఘం కార్యాలయంలో బుధవారం ఉదయం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.విశాఖలో మట్టి వినాయక ప్రతిమలు తయారు చేసే పోటీ నిర్వహిస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తామన్నారు.

ప్రతి ఒక్కరు స్పందించి వినాయక ఎగ్జిబిషన్ను జయప్రదం చేయాలని కోరారు. విశాఖ మహానగరంలో ఇప్పటికే చాలామంది పెద్ద పెద్ద మట్టి వినాయక ప్రతిమలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు అలాంటి వాళ్ళందరిని కలుపుకుని ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతేకాక విద్యార్థులను, మట్టి వినాయక ప్రతిమలు తయారు చేయడానికి ఇష్టపడే వారిని ఒక చోటకు తీసుకువచ్చి మట్టి ఏర్పాటు చేసి ఎవరికి వారుగా మట్టి వినాయక తయారు చేసే పోటీ నిర్వహిస్తామని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రకృతి ఆధారిత వ్యవసాయదారుల సంగం జిల్లా అధ్యక్షుడు దాట్ల సుబ్రమణ్యం వర్మ, సంస్థ కార్యదర్శి పాలెం నేచురల్స్ అశోక్ , వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్ కుమార్, జల శక్తి మిషన్ విశ్రాంత అధికారి కృష్ణ, ఆంధ్రా యూనివర్సిటీ గెస్ట్ ఫ్యాకల్టీ రంగాచార్యులు తదితరులు పాల్గొని మాట్లాడారు.

### మనసు విప్పి నాలుగు మంచి మాటలు మాట్లాడితే ఎంతటి శక్తి వస్తుందో ఒక సంఘటన

ఒకరోజు వశిష్ఠుడు విశ్వామిత్రుని ఆశ్రమానికి వచ్చాడు. ఇద్దరూ అనేక విషయాలపై మాట్లాడుకున్నారు.వశిష్ఠునికి వీడ్కోలు పలుకుతూ విశ్వామిత్రుడు కలకాలం గుర్తుండేలా ఒక విలువైన కానుక సమర్పించాలని భావించి, తన వెయ్యేళ్ల తపశ్శక్తిని అయనకు ధారపోశాడు. వశిష్ఠుడు దానిని మహదానందంగా స్వీకరించాడు.

కొన్నాళ్లకు విశ్వామిత్రుడు వశిష్ఠుని ఆశ్రమానికి వచ్చాడు. వశిష్ఠుడు ఆయనకు సకలోపచారాలు చేశాడు. పుణ్యానికి సంబంధించిన ఆధ్యాత్మిక విషయాలపై మాత్రమే ఇద్దరూ మాట్లాడుకున్నారు.

చివరకు విశ్వామిత్రునికి వీడ్కోలు పలుకుతూ వశిష్ఠుడు, అప్పటి వరకు తాము మాట్లాడుకున్న మంచి విషయాల పుణ్య ఫలాన్ని బహుమానంగా ఇస్తున్నట్టు చెప్పాడు.

విశ్వామిత్రుడు చిన్నబోయాడు. తాను కానుకగా ఇచ్చిన వెయ్యేళ్ల తపోఫలానికి ఒక్క పూట సమయంలో మాట్లాడుకున్న మంచి మాటల పుణ్య ఫలం ఏపాటి సాటి వస్తుందని అనుకున్నాడు. అదే విషయాన్ని విశ్వామిత్రుడు వశిష్ఠుడిని అడిగాడు.

తపోఫలమా? సత్సాంగత్య ఫలమా? ఏది గొప్పదో తెలుసుకోవడానికి ఇద్దరూ బ్రహ్మ వద్దకు వెళ్లారు. ఆయన విష్ణువు వద్దకు వెళ్లమన్నాడు. విష్ణువు, దీనికి పరమశివుడే సరిగ్గా సమాధానం చెప్పగలడని చెప్పి ఆయన వద్దకు పంపాడు. ఆయనేమో పాతాళంలో ఉన్న ఆదిశేషుడు తప్ప మరెవరూ ఏ ఫలం గొప్పదో చెప్పలేరని తేల్చాడు.

ఇద్దరూ కలిసి అక్కడకూ వెళ్లారు. వారిద్దరి సందేహం విన్న ఆదిశేషుడు సమాధానం చెప్పడానికి కొంత వ్యవధి కావాలని అడిగాడు. అప్పటివరకు తాను మోస్తున్న ఈ భూలోకాన్ని మీ ఇద్దరూ మోయాలని షరతు కూడా పెట్టాడు. తలపై పెట్టుకుంటే బరువుగా ఉంటుంది కాబట్టి ఆకాశంలో నిలబెట్టి ఉంచండని సలహా ఇచ్చాడు. విశ్వామిత్రుడు వెంటనే 'నా వేయి సంవత్సరాల తపోఫలాన్ని ధారపోస్తాను. ఆ తపశ్శక్తితో ఈ భూమి ఆకాశంలో నిలబడుతుంది' అన్నాడు. అయితే భూమిలో ఏ చలనం లేదు. అప్పుడు వశిష్ఠుడు అన్నాడు 'ఒక్క పూట సమయంతో పాటు మేం చర్చించిన ఆధ్యాత్మిక విషయాల వలన కలిగిన పుణ్య ఫలం ధారపోస్తున్నాను. ఆ శక్తితో భూమి ఆకాశంలో నిలబడాలని కోరుకుంటున్నాను' అన్నాడు. వశిష్ఠుడు అలా అనగానే, ఆదిశేషుని తలపై ఉన్న భూమి ఆకాశాన నిలబడింది. ఆదిశేషుడు తిరిగి భూమిని తన తలపై పెట్టుకుని 'మీ ఇద్దరూ ఇక వెళ్లవచ్చ'ని అంటాడు. అడిగిన దానికి బదులివ్వకుండా వెళ్లమంటే ఎలా? అని ఇద్దరూ ఆదిశేషుడిని ప్రశ్నించారు. 'మీ ఎదురుగానే రుజువైంది కదా! ఏ తపోఫలం గొప్పదో? ఇక వేరే తీర్పు చెప్పడానికి ఏముంది?' అని ఆదిశేషుడు అన్నాడు.

మిత్రులారా ! వేయి సంవత్సరాల తపశ్శక్తి ధారపోసినా కదలని భూమి ఒక్క అరగంట పాటు మాట్లాడుకున్న మంచి మాటల వలన కలిగిన పుణ్య ఫలాన్ని ధారపోయడం వలన ఇట్టే ఆకాశంలో నిలబడిందన్న విషయాన్ని విశ్వామిత్రుడు, వశిష్ఠుడు గ్రహించారు.

చూశారుగా! మంచి మాటల ప్రభావమెంతో?

ఇప్పుడు ఈ భూమిపై జీవిస్తున్న మన మధ్య మంచి మాటలు తగ్గిపోతున్నాయి. ఒంటరిగా ఉన్నా అదే పని. ఏ ఇద్దరు కలిసినా అదే తీరు. 'చరవాణి' తోనే మాట్లాడుకుంటున్నారు. చరవాణితోనే గడుపుతున్నారు. దానితోనే పుణ్య కాలం కాస్తా గడిచిపోతోంది. ఇక మనం మనసు విప్పి మనతో మనం, ఇతరులతో మనం మంచి మాటలు మాట్లాడేదెప్పుడో?

## బెల్లం వినాయకునికి మొక్కులు చెల్లించుకున్న దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

### బెల్లం దిమ్మలు నైవేద్యంగా సమర్పించిన వంశీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నం లో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బెల్లం వినాయక స్వామిని ఈరోజు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ దర్శించుకున్నారు. జనసేన మహిళా నాయకురాలు శ్రీమతి పద్మ దంపతుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో పాల్గొని, బెల్లం దిమ్మలు నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే గా వంశీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో బరువుకు సమానంగా బెల్లం దిమ్మలు సమర్పించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ స్వామి వారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, స్థానిక కూటమి వార్డ్ అధ్యక్షులు, కూటమి శ్రేణులు, వీర మహిళలు పాల్గొన్నారు.

అనంతరం 30 వార్డ్ లో స్థానిక ప్రజల సమస్యలను వంశీ అడిగి తెలుసుకున్నారు.

# గంజాయి నిందితులను అరెస్టులు చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాత్రి, పగలు గస్తీ లలో బ్యాంక్ లు ఏ.టీ.ఎం పటిష్ట తనిఖీలు నిర్వహించాలి: జిల్లా ఎస్పీ, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఎం.దీపిక ఐపిఎస్ నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన మరియు ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, 174 సీఆర్పీసీ కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుండి తెలుసుకొని త్వరితగతిన దర్యాప్తు చేయుటకు పలు సూచనలు చేశారు.గంజాయి అక్రమ రవాణా జరిగే ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు జిల్లాల నుండి మరియు ఏజెన్సీ ప్రాంతం వైపు నుండి వివిధ మార్గాల్లో గంజాయి అక్రమ రవాణాను గుర్తించడం, ఇంటిలిజెన్స్ సమాచారాన్ని సేకరించి ఆకస్మిక, డైనమిక్ వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్ లింకులను గుర్తించి, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అరెస్టులు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లో పోలీస్ సిబ్బంది పాత్ర ఉన్నట్లు విచారణలో వెల్లడైతే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు, బాలికల పై జరిగే నేరాలు పట్ల పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని, దర్యాప్తును సమగ్రంగా నిర్వహించి గౌరవ కోర్టులో శిక్షలు పడే విధంగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నేరాలు నియంత్రించేందుకు పగలు, రాత్రి గస్తీలను ముమ్మరం చేయాలని బ్యాంకులు, ఏటీఎంలు వద్ద తనిఖీలు నిర్వహించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలకు నేరాలు పట్ల మరియు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ఈ నేర సమీక్ష సమావేశంలో ప్రతిభ కనబరిచిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఆర్మ్ రిజర్వ్ ఏఆర్ఎస్సై

టి.సత్యనారాయణ రాజు కి జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇనస్పెక్టర్ లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, గణేష్, సతీష్, మన్మధరావు, నరసింహమూర్తి మరియు సంజీవరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన 13 మందికి పదివేలు చొప్పున జరిమానా



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్-డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు సూచనల మేరకు అనకాపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు వాహన తనిఖీలు చేస్తున్న సమయంలో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ 13 మంది పట్టుబడ్డారు.

వీరిని అనకాపల్లి, 13వ ఎం.ఎం కోర్టులో ఈరోజు ప్రవేశపెట్టగా జడ్జ్ బి.వి.విజయలక్ష్మి వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10,000- చొప్పున మొత్తం రూ.1,30,000 రూపాయలు- జరిమానా విధించడం జరిగింది.

రోడ్డు భద్రత నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యతని, జిల్లా లోని ప్రతి ఒక్కరు రోడ్డు నియమాలను తప్పక పాటించాలని లేదా భారీ జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడపు నాయుడు తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరం, ఇది మీ ప్రాణాలకు, ఇతరుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తుందని కౌన్సిలింగ్ చేశారు.

## ప్రతి వాహనదారుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలు నడపాలి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** కురుపాం కోర్టు సమీపంలో రహదారి భద్రతపై వాహనదారులకు ప్రజలకు అవగాహన కల్పించిన బ్రేక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులు ఆటోలో కుడి వైపు కూర్చోకుండా మధ్యలోనే కూర్చోవాలని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా,పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదన్నారు. అలాగే ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన ధ్రువ పత్రాలు తప్పనిసరిగా ఉంచుకోవాలని సూచించారు. వాహనాన్ని ఓవర్ టేక్ చేసేటప్పుడు కుడి వైపు నుంచే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పైడితల్లి, హెడ్ కానిస్టేబుల్ శ్రీహరిరావు సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్త 'బిల్ట్ ఫర్ భారత్'

### ఈసీ 210 హైడ్రాలిక్ ఎక్సవేటర్ ను ప్రవేశపెట్టిన వోల్వో సీఈ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వోల్వో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ (వోల్వో సిఇ ఇండియా) ఈరోజు 'బిల్ట్ ఫర్ భారత్' 20-టన్నుల ఎక్సకవేటర్ కొత్త ఈసీ 210ని ఆవిష్కరించింది. ఈ ఎక్సకవేటర్ ను ప్రవేశపెట్టడం అనేది దేశంలోని వినియోగదారుల అవసరాలకు ప్రత్యేకంగా రూపొందించబడిన వినూత్న, సాంకేతికంగా అధునాతన ఉత్పాదనలను అందించడానికి గాను వృద్ధి చెందుతున్న భారతీయ సీఈమార్కెట్ పట్ల కంపెనీకి గల పటిష్ట నిబద్ధతను బలోపేతం చేస్తుంది. ఈసీ 210 ఎక్సకవేటర్ అత్యుత్తమ పనితీరు, అసాధారణ ఇంధన సామర్థ్యాన్ని నిర్ధారించడానికి అనేక రకాల విశిష్టతలను కలిగి ఉంది. వోల్వో సిఇ ఇండియా అప్‌టైమ్ ,పార్ట్స్ హెడ్ అనిర్బన్ బెనర్జీ పశ్చిమ రీజియన్ కు చెందిన ఇతర సీనియర్ నాయకుల సమక్షంలో ఈరోజు ఇక్కడ కొత్త ఎక్సకవేటర్‌ను ఆవిష్కరించారు.

ఈసీ 210 ఆవిష్కరణలో భాగంగా, వోల్వో సీఈ "కరో జ్యాదా కి ఉమీద్" అనే కొత్త బ్రాండ్ ప్రచార కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. ఈ ప్రచార కార్యక్రమం, తన తాత్వికతను ప్రతిబింబించే చిత్రం ద్వారా, మరింత ఆశించడం, శ్రేష్ఠత కోసం ప్రయత్నించడం,పరిమితులనుఅధిగమించడం వంటి మానవ మనస్తత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఇది ఎక్కువపనితీరు, ఎక్కువవిలువ, ఎక్కువసేవింగ్స్ మరియు ఎక్కువఅప్‌టైమ్ అనే 4 స్తంభాల క్రింద ఈసీ 210 యొక్క కీలక విలువ ప్రతిపాదనను చాటిచెబుతుంది.

వోల్వో సీఈ వ్యూహాత్మక వృద్ధి ప్రణాళికలకు విశాఖపట్నం కీలకమార్కెట్‌ను సూచిస్తుంది.

# చదువు జీవితానికి మలుపు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఒక్కరూ బాగా చదువుకుంటే వారి జీవితం ఉన్నతంగా మలుపు తిరిగేందుకు అవకాశం ఉందని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా ప్రభుత్వం అందజేసిన నోట్ పుస్తకాలు బ్యాగులను అందజేశారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకుంటే మంచి ఉద్యోగం సంపాదించి వారి కుటుంబం మొత్తం ఆర్థికంగా నిలదుక్కునేందుకు అవకాశం ఉంటుందన్నారు తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విద్యార్థులకు నాణ్యమైన విద్య ఇతర సౌకర్యాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు గత వైకాపాలనలో ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు అందించడం పరిస్థితి లేదని ఈ కారణంగా పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాటిని గుర్తించిన విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ తక్షణం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలతో పాటు నోట్ పుస్తకాలు బ్యాగులు అందించేందుకు చర్యలు చేపట్టారని ఈరోజు వాటిని అందించడం చాలా ఆనందంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామారావు అధ్యాపకులు మరియు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకోవడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తానని మాజీ ఎమ్మెల్యే, దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. గురువారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శించుకున్నారు. భూలోక స్వర్గధామంలా ఉండే తిరుపతి దేవస్థానం ఎన్నిసార్లు స్వామిని దర్శించుకున్నా తనివి తీరనిది అన్నారు. ఏడుకొండలస్వామి చల్లని చూపు, ఆశీస్సులు ఆంధ్ర ప్రజలపై ఎల్లప్పుడూ చల్లగా ఉండాలని ఆకాంక్షించారు.

# కడుపు నింపే దేవాలయ నిర్మాత!

ఆ నవయువకుడు తనది కాని దేశంలో ఉద్యోగం చేయడానికి కడుపు చేతితో పట్టుకుని వచ్చాడు.

కావేరి, గోదావరి నదుల దగ్గర ఉద్యోగం చేశాడు. ధవళేశ్వరంలో ఉద్యోగ నిమిత్తం కాపురం ఉన్నాడు.

ఓసారి అతని ఇంటిలో పనిచేసే ఆమె ఓ పదిరోజులు పనిలోకి రాలేదు. పదకొండో రోజున పనిలోకి వచ్చిన పనిమనిషిని ఆతని భార్య నిలదీసింది 'పనిలోకి ఇన్ని రోజులనుంచి ఎందుకు రాలేదని?'

**అంతే..!**

ఆ పనిమనిషి భోరున ఏడవడం మొదలుపెట్టింది. ఆ దొరసాని పనిమనిషిని ఓదార్చి వివరం కనుక్కుంది. ఆరోజులలో గోదారి సీమ అంతా కరువు కాటకాలతో తల్లడిల్లిపోతోంది. కడుపుకింత అన్నం కూడ లేదు. గోదారి ఒంద్రు మట్టిని కూసింత గంజిలో కలుపుకుని అదే అమృతంగా ఇంటిల్లిపాదీ రోజూ తాగి కడుపు నింపుకునే వారు. బతుకు కొనసాగించేవారు.

అలాంటి వేళలో ఎవరో కాస్త కలిగిన మహానుభావులు ఆ పనిమనిషి సంతానమైన ఆడ పిల్లను కొనుగోలు చేసేందుకు వచ్చారు. ఆతల్లి ముందు- వెనుకలాలోచించకుండా తన సంతానాన్ని అమ్మేసింది! డబ్బుకోసం కాదు!!

తనెలాగూ తన బిడ్డను పోషించలేదు. కాస్త కలిగిన చోట పడితే కనీసం అదన్నా బతుకుతుందని! ఆ చేతిలో పడ్డ కాసులతో మిగతా కుటుంబం కాలం వెళ్ళదీయచ్చునని!

అమ్మడమంటే అమ్మేసింది కాని అమ్మ మనసును గట్టిపరుచుకోవడానికి సమయం పట్టింది. అందుకే పనిలోకి రాలేకపోయింది. ఇదంతా దొరసానికి భోరున విన్నవించుకుంది.

ఆతర్వాత ఆ దొరసానికి రెండు రాత్రుళ్ళు కంటికి నిద్ర లేదు. నోటికి ముద్ద పోలేదు. భర్తేమో ఊళ్ళో లేదు.

భర్త రాగానే ఈ విషయాన్నంతటినీ వివరించింది. "మీరు ఇంజనీర్ కదా...

ఇంతటి గోదావరి మహానది ప్రవహిస్తున్నా ఇక్కడి ప్రజానీకాన్ని ఇలాంటి దుర్గతి నుండి తప్పించలేరా"అని నిలదీసింది.

ఆ దొర అప్పుడు ఆలోచించారు.

ఏదో ఒకటి చెయ్యాలనుకున్నాడు. గోదారి నీళ్ళను బీడు భూములలోనికి ప్రవహింప చేయాలనుకున్నాడు. పంటలు పండించి అందరి కడుపు నింపాలనుకున్నాడు.

వెంటనే ప్రభుత్వానికి మహజరు పంపాడు. ఎన్నో తిప్పలు పడి విదేశీ ప్రభుత్వాన్ని ఒప్పించాడు.

కాని ఇప్పుడొచ్చింది అసలు సమస్య!!

మహోధృతంగా ఉత్తుంగ తరంగంగా ప్రవహించే గోదావరి నదికి తాను అడ్డుకట్ట వేయగలడా!?

దైవప్రేరేపణ కాకుంటే అసలు తనకా ఆలోచన ఎందుకు వచ్చింది? అని తర్కించుకున్నాడు!

వెంటనే ఓ మెరుపు మెరిసింది!!

తాను కావేరీ నదీ పరీవాహాన్ని అధ్యయనం చేసినప్పుడు ఆనదిపై 900 సంవత్సరాల క్రితమే 'రాజరాజ చోళుడు' ఇసుకతో ఆనకట్టను నిర్మించిన ఘట్టం గుర్తుకొచ్చింది. తాను మాత్రం ఆవిధంగా ఎందుకు చేయకూడదు?అనుకుని తన మిత్రుడు అయిన 'వీరం వీణెన్న'ను వెంటబెట్టుకుని రంగంలోకి దిగిపోయాడు. గోదావరి సీమ అణువణువూ గాలించేశాడు. గోదారమ్మ పాయలుగా చీలుతున్న 'ధవళేశ్వరం-ర్యాలి' గ్రామాల మధ్యన ఆనకట్ట కట్టేడు.

కోట్లాది మంది కడుపులు నింపాడు. శతాబ్దాలకు, సహస్రాబ్దాలకు సరిపడే సంపద కూర్చి పెట్టేడు!

**ఆ దొర గారే... సర్.ఆర్థర్.కాటన్.....!**

అంత కష్టపడ్డందుకు ఆయనకు కలిగిన ఫలితం...

ఆయన ఆనకట్ట పనిమీద దూరంగా ఉన్నప్పుడు ఆయన ముద్దుల కూతురు ఆయన లేకుండానే తుది శ్వాస విడిచింది..!

ఆ పాప సమాధి ధవళేశ్వరంలో ఉంది.

ఆనకట్ట కట్టిన తరువాత ఆయన దాని పర్యవేక్షణలో కోనసీమలో తిరుగుతుండగా ఓ అగ్రహారంలో ఓ ఉదయాన్న ఓ పండితుడు "కాటన్ మహాశయం తన్నమమ" అంటూ సూర్యభగవానునికి అర్ఘ్యమిస్తుండగా చూశాడు.

వెంటనే డఫేదారుని అలా ఎందుకంటున్నాడో కనుక్కు రమ్మని పంపేడు.

"ఇక్కడ ఇంత గోదారి ఉన్నా మాకు మన్నేగాని అన్నమేనాడూ లేదు. కాటన్ దొరగారి పుణ్యమా అని మాకందరకూ అన్నపానాలకు, సిరిసంపదలకూ లోటులేకుండా బ్రతుకు గడిచిపోతోంది. ఆయనే మా ప్రత్యక్ష దైవం! అందుకే మా సూర్యునితో పాటుగా ఆయనకూ అర్ఘ్యమిస్తున్నాను" అని అన్నాడట ఆ ఘనాపాటి.

"ఇంతకన్నా నాకింకేం కావాలి?!"

అని తన జీవితచరిత్రలో వ్రాసుకున్న అల్పసంతోషి సర్.ఆర్థర్ కాటన్.

# తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో తల్లి పాల వారోత్సవాలు ప్రారంభం అయ్యాయి. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె. విజయపార్వతి ప్రపంచ తల్లిపాల వారోత్సవాల గోడపత్రికను గురువారం జిల్లా ఆసుపత్రిలో ఆవిష్కరించారు. 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలనునిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో బాలింతలకు, గర్భిణీలకు తల్లిపాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వారం అంతా జిల్లా వ్యాప్తంగా 37' పి.హెచ్.సిలు, 5 అర్బన్ హెల్త్ సెంటర్లు, 3 సి.హెచ్.సిలు, 3 ఏరియా ఆసుపత్రులు, జిల్లా ఆసుపత్రిలో ఆయా పరిధిలోని ఉపకేంద్రాలు, గ్రామాలలో వైద్య సిబ్బంది, డాక్టర్స్ అవగాహన కల్పిస్తారని తెలిపారు. తల్లిపాల వలన ఉపయోగాలు తెలిపారు. మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే శిశువుకు సంపూర్ణాహారమని, తల్లిపాలు శిశువుకు న్యూమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షిస్తుందని, పిల్లల మేధస్సు మెరుగు పరుస్తుందని, తల్లి బిడ్డ మధ్య బంధాన్ని పెంచుతుందని అన్నారు. అధిక రక్తపోటు, మధుమేహం, స్థూలకాయం వచ్చే అవకాశాలు తక్కువ అని, తల్లి పాలిచ్చే తల్లులలో రొమ్ము, గర్భాశయం, అండాశయ కేన్సర్ ప్రమాదం తక్కువని, పిల్లల మరణాలు తగ్గుదల ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో డిసిహెచ్ఎస్ డా. బి. వాగ్దేవి, డిఐఓ డా. నారాయణ, వైద్య అధికారులు టి.వై విజయ మోహన్, డా, లావణ్య, పిపి యూనిట్ వైద్యాధికారులు, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డెమోలు సన్యాసిరావు, యోగీశ్వరరెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ జయ గౌడ్, ఎంపిహెచ్ఎస్ (ఎఫ్) పుష్ప తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# आरक्षण के लिए SC/ST में सब-कैटेगरी बना सकते हैं राज्य



दिल्ली : SC-ST श्रेणियों के भीतर सब-कैटेगरी की वैधता पर सुप्रीम कोर्ट ने फैसला सुना दिया है। कोर्ट ने राज्यों को अनुसूचित जातियों और अनुसूचित जनजातियों में सब-कैटेगरी की अनुमति दे दी है। सुप्रीम कोर्ट की 7 जजों की संविधान पीठ ने यह फैसला सुनाया है। सीजेआई डीवाई चंद्रचूड़ की अध्यक्षता वाली 7 जजों की संविधान पीठ ने तय किया कि अनुसूचित जाति और अनुसूचित जनजाति श्रेणियों के लिए सब-कैटेगरी बनाई जा सकती हैं।

7 जजों की संविधान पीठ में CJI डी वाई चंद्रचूड़ के अलावा जस्टिस बी आर गवई, विक्रम नाथ, जस्टिस बेला एम त्रिवेदी, जस्टिस पंकज मिथल, जस्टिस मनोज मिश्रा और जस्टिस सतीश चंद्र शर्मा शामिल हैं। CJI ने कहा कि 6 राय एकमत हैं, जबकि जस्टिस बेला एम त्रिवेदी ने असहम. ति जताई है। कोर्ट ने कहा कि अनुसूचित जातियां एक समरूप समूह नहीं हैं और सरकार पीड़ित लोगों को 15% आरक्षण में अधिक महत्व देने के लिए उन्हें सब-कैटेगरी में बांट सकती है। अनुसूचित जाति के बीच अधिक भेदभाव है। SC चिन्नैया मामले में 2004 के सुप्रीम कोर्ट के फैसले को खारिज कर दिया, जिसमें अनुसूचित जाति के उप-वर्गीकरण के खिलाफ फैसला सुनाया गया था।

सुप्रीम कोर्ट ने कहा कि SC के बीच जातियों का उप-वर्गीकरण उनके भेदभाव की डिग्री के आधार पर किया जाना चाहिए। राज्यों द्वारा सरकारी नौकरियों और शैक्षणिक संस्थानों में प्रवेश में उनके प्रतिनिधित्व के अनुभवजन्य डेटा के संग्रह के माध्यम से किया जा सकता है। यह सरक. ारों की इच्छा पर आधारित नहीं हो सकता।

दरअसल, पंजाब सरकार ने अनुसू. चित जातियों के लिए आरक्षित सीटों में से 50 फीसद 'वाल्मिकी' एवं 'मजहबी सिख' को देने का प्रविधान किया था। 2004 के सुप्रीम कोर्ट के फैसले को आधार बनाते हुए पंजाब एवं हरियाणा हाई कोर्ट ने इस पर रोक लगा दी थी। इस फैसले के खिलाफ पंजाब सरकार व अन्य ने सुप्रीम कोर्ट में अपील की थी। 2020 में SC की पांच जजों की संविधान पीठ ने कहा था कि वंचित तक लाभ पहुंचाने के लिए यह जरूरी है। मामला दो पीठों के अलग-अलग फैसलों के बाद 7 जजों की पीठ को भेजा गया था।

# भाजपा के राष्ट्रीय नेता श्री जीवीएल नरसिम्हा राव ने एससी एसटी आरक्षण वर्गीकरण पर सर्वोच्च न्यायालय के फैसले का स्वागत किया



जीवीएल ने प्रधानमंत्री नरेंद्र मोदी और मंदकृष्ण मडिगा को बधाई दी' भाजपा के पूर्व सांसद श्री जीवीएल नरसिम्हा राव ने एससी और एसटी आरक्षण के वर्गीकरण पर राज्य सरकारों को अधिकार देने के सुप्रीम कोर्ट के फैसले पर खुशी व्यक्त की है।

जीवीएल ने टिप्पणी की कि सुप्रीम कोर्ट के फैसले के मद्देनजर एससी एसटी की पिछड़ी जातियों और जनजातियों को लाभ होगा कि शिक्षा नौकरियों में आरक्षण के लिए एससी एसटी वर्गीकरण आवश्यक है। इस मौके पर जीवीएल ने याद दिलाया कि उन्होंने कई मौकों पर संसद में एससीधएसटी वर्गीकरण का उल्लेख और समर्थन किया था और कहा था कि आज का फैसला एससी उपजातियों में से मडिगा और रेली जातियों को न्याय देगा।

इस अवसर पर, जीवीएल ने तीन दशकों तक एससी आरक्षण के वर्गीकरण के लिए लड़ने वाले मंदकृष्ण मडिगा और प्रधान मंत्री नरेंद्र मोदी को धन्यवाद दिया और बधाई दी, जिन्होंने अपनी सरकार के माध्यम से सुप्रीम कोर्ट में वर्गीकरण का समर्थन किया और अपने वादे के अनुसार सकारात्मक निर्णय का समर्थन किया।

सुप्रीम कोर्ट के फैसले के मद्देनजर जीवीएल ने दोनों तेलुगु राज्यों से एससीएसटी वर्गीकरण के लिए जल्द उचित कदम उठाने का आग्रह किया।

# देश के 300 बैंकों पर बड़ा साइबर अटैक,

## UPI सर्विस ठप-ATM से भी नहीं निकाले जा रहे पैसे




नई दिल्ली : भारतीय बैंकों पर बड़ा साइबर अटैक हुआ है। लगभग 300 छोटे बैंकों को देश के बड़े पेमेंट नेटवर्क से अलग कर दिया गया है। ऐसा इसलिए ताकि हमले के बाद किसी भी बड़े खतरे को रोका जा सके। यह साइबर हमला एक ऐसी कंपनी पर हुआ है, जो इन बैंकों को टेक्नोलॉजी सेवाएं देती है। इससे इन बैंकों के पेमेंट सिस्टम अस्थायी रूप से बंद हो गए हैं। NCPI यानी नेशनल पेमेंट्स कॉरपोरेशन ऑफ इंडिया ने एक नोटिस जारी कर बताया कि बैंकों को सर्विस ऑफर करने वाले C-Edge Technologies के सिस्टम पर Ransomware attack हुआ है।

इससे देशभर के करीब 300 छोटे बैंक और फाइनेंशियल इन्स्टीट्यूशन्स का बैंकिंग से जुड़ा कामकाज ठप पड़ गया है। यहां तक कि ग्राहक ATM से पैसा नहीं निकाल पा रहे हैं, वहीं, UPI से अमाउंट ट्रांसफर करने में भी समस्याओं का सामना करना पड़ रहा है।

रिपोर्ट्स के मुताबिक, इन तकनीकी समस्या का असर सहकारी बैंकों और ग्रामीण क्षेत्रीय बैंकों के ग्राहकों पर पड़ा है, जो SBI और TCS के जॉइंट वेंचर सी-एज टेक्नोलॉजीस पर निर्भर हैं, हालांकि, अन्य बैंकिंग सेवाएं सामान्य रूप से चल रही हैं।

दरअसल, सी-एज टेक्नोलॉजीज के सिस्टम में सेंधमारी का पता चलने के बाद बीते दो दिनों से इस परेशानी का सामना करना पड़ रहा है। अधिकारियों के अनुसार, बड़ी पैमेंट सिस्टम की सुरक्षा के लिए सी-एज सिस्टम को अलग करना पड़ा है। इसके साथ ही जरूरी सावधानियां भी बरती गई हैं।

# 371 दिनों तक सफलतापूर्वक जारी रहा 10 रुपये में भोजन



सरकारी विक्टोरिया अस्पताल में, वाल्थर रॉयल राउंड टेबल 371 दिनों से दूर-दराज के इलाकों से आए मरीजों के परिचारकों को 10 रुपये में गुणवत्तापूर्ण, स्वच्छ भोजन उपलब्ध करा रहा है। इस अवसर पर, तेलंगाना और आंध्र (संयुक्त राज्य अमेरिका) के अध्यक्ष श्री मकसूद अहमद ने कहा कि हमारे नियमित संगठन द्वारा संचालित सेवा कार्यक्रमों के हिस्से के रूप में, हम दूर-दराज के स्थानों से आने वाले मरीजों के सहायकों को नारायण सेवा प्रदान करने के लिए ये भोजन वित. रित कर रहे हैं। संस्था के सदस्यों के सहयोग से गोशा अस्पताल। उन्होंने बताया कि इस भोजन को बनाने में 50 रुपये का खर्च आता है और यह कार्यक्रम केवल मरीजों के मददगारों की सेवा के लिए आयोजित किया जा रहा है। इस कार्यक्रम में विवेकानन्द संस्था के सदस्यों ने भाग लिया।

# गैस सिलेंडर के दामों में हुई बढ़ोतरी, जानिए नई कीमत



दिल्ली : अगस्त के पहले ही दिन आम आदमी को महंगाई का झटका लगा है। ऑयल मार्केटिंग कंपनियों ने रसोई गैस सिलेंडर के दाम बढ़ा दिये हैं। इससे अब आपको एलपीजी सिलेंडर महंगा मिलेगा। नई कीमतें आज से लागू हो गई हैं। 19 किलोग्राम वाले एलपीजी सिलेंडर के दाम में यह बढ़ोतरी हुई है। कंपनियों ने इस एलपीजी सिलेंडर की कीमत में 8.50 रुपये का इजाफा किया है। वहीं, 14 किलोग्राम वाले घरेलू गैस सिलेंडर की कीमत में कोई बदलाव नहीं हुआ है।

इंडियन ऑयल कॉरपोरेशन लिमिटेड की वेबसाइट के मुताबिक, देश की राजधानी दिल्ली में 19 किलो वाला एलपीजी सिलेंडर अब 1652.50 रुपये में मिल रहा है। पहले यह कीमत 1646 रुपये थी। यहां कीमत में 6.50 रुपये का इजाफा हुआ है। कोलकाता में यह सिलेंडर अब 1764. 50 रुपये में मिल रहा है। यहां कीमत में 8.50 रुपये का इजाफा हुआ है। मुंबई में इस सिलेंडर की नई कीमत 1605 रुपये और चेन्नई में 1817 रुपये हो गई है। 19 किलोग्राम वाले एलपीजी गैस सिलेंडर की पुरानी कीमत कोलकाता में 1756 रुपये, मुंबई में 1598 रुपये और चेन्नई में 1809.50 रुपये थी।

बिना सब्सिडी वाले 14.2 किलोग्राम के रसोई गैस सिलेंडर के दाम में कोई बदलाव नहीं हुआ है। दिल्ली में यह सिलेंडर 803 रुपये में मिल रहा है। कोलकाता में इस सिलेंडर की कीमत 829 रुपये है। मुंबई में यह सिलडर 802.50 रुपये और चेन्नई में 818.50 रुपये में मिल रहा है।

केंद्र सरकार ने महिला दिवस पर इस गैस सिलेंडर के दाम घटाए थे। इससे कीमत में 100 रुपये प्रति सिलेंडर की गिरावट आ गई थी। इसके बाद रसोई गैस सिलेंडर की कीमत में कोई बदलाव नहीं हुआ ह।

# पत्रकारों की समस्याओं को सरकार तक पहुंचाएंगे'



नेशनल एसोसिएशन ऑफ जर्नलिस्ट्स के सचिव और आंध्र प्रदेश वर्किंग जर्नलिस्ट यूनियन फेडरेशन के नेताआ. ` के सचिव गंटला श्रीनुबाबू ने कहा कि वे गठबंधन सरकार से राज्य भर के पत्रकारों की लंबित समस्याओं को जल्द से जल्द हल करने का अनुरोध करेंगे। इस हद तक, उन्होंने गुरुवार को विशाखा सिटीजन लाइब्रेरी में आयोजित एपीब्रॉड कास्ट जर्नलिस्ट्स अर्बन यूनिट की बैठक में मुख्य अतिथि के रूप में भाग लिया और बात की। उन्होंने कहा कि 2014 से 2019 के बीच तेलुगु देशम सरकार को पत्रकारों को टिडको हाउस आवंटित करने के लिए आवेदन मिले थे. उसके बाद, वाईएसीपी सरकार ने पात्र पत्रकारों को तीन सेंट की दर से घर के भूखंड आवंटित करने के लिए ऑनलाइन आवेदन लिया है। लेकिन आज भी पत्रकारों के आवास का सपना साकार नहीं हो सका है. उन्होंने कहा कि मुख्यमंत्री चंद्रबाबू नायडू और उपमुख्यमंत्री पवन कल्याण जल्द ही राज्य कार्यकारी समिति के साथ बैठक करेंगे और पत्रकारों के लिए आवास के मुद्दे को तुरंत हल करने के लिए कहेंगे। सरकार के नेताओं ने पहले ही अपनी राज्य कार्यकारी समिति को सूचित कर दिया है कि सरकार पूरे राज्य में पत्रकारों के लिए एक ही नीति लागू करेगी।उन्होंने यह भी कहा कि वह सभी समितियों में समुदायों का प्रतिनिधित्व मांगेंगे. उन्होंने कहा कि पत्रकारों की समस्याओं के समाधान के लिए वह ब्रॉडकास्ट एसोसिएशन को लगातार अपना सहयोग प्रदान करते रहेंगे। फेडरेशन ऑफ वर्किंग जर्नलिस्ट शहरी इकाई के अध्यक्ष और सचिव पी. नारायण और जी. श्रीनिवास राव ने कहा कि वे दशकों से पत्रकारों की समस्याओं के समाधान के लिए हरसंभव प्रयास कर रहे हैं। हालांकि, उन्हें सरकार के नियमों के मुताबिक ही काम करना होगा, इसलिए आदेश के मुताबिक प्रयास किए जाएंगे. उन्होंने कहा कि उनका एसोसिएशन पत्रकारों के कल्याण के लिए काम कर रहा है. इस बैठक में एपी ब्रॉडकास्ट एसोसिएशन विशाखा इकाई के अध्यक्ष इरोथी ईश्वर राव, सचिव मदन और अन्य ने कहा कि वे अपने दायरे में इलेक्ट्रॉनिक मीडिया में सेवारत पत्रकारों के कल्याण के लिए काम करेंगे। उन्होंने कहा कि उनका वर्किंग ग्रुप पत्रकारों की समस्याओं के समाधान में लगातार मदद कर रहा है.

बैठक में ब्रॉडकास्ट एसोसिएशन के प्रतिनिधि पी. नरसिंगराव, नायडू, के. बाबूराव, मल्ला देवात्रीनाथ, नायडू, ए. सुरेश, ए. शेषु, जीआरएस रमेश, एन. नेलाराजू, शिवा दिलीप और अन्य ने भाग लिया।

# हम दादा दादी की आंखों में खुशी देख रहे हैं

## पेंशन वितरण पर मंत्री नारायण

अमरावती : आंध्र प्रदेश में कई जगहों पर सुबह से ही पेंशन का वितरण शुरू हो गया है। मंत्री विधायक और अधिकारी घर घर जाकर लाभार्थियों को नगद राशि दे रहे हैं। बुजुर्गों को 4000 और दिव्यांगों को 6000 वितरित किए गए। मंत्री नारायण ने नेल्लोर के 48वे डिवीजन रु पोरुकट्टा क्षेत्र में पेंशन वितरित की उन्होंने कहा कि उन्हें दादा-दादी की आंखों में खुशी देखने को मिला है! उन्होंने कहा कि मुख्यमंत्री चंद्रबाबू के वादे के मुता. बिक व सदन में जाकर देंगे उन्होंने चंद्रबाबू नायडू की भरपूर प्रशंसा की उन्हें एकमात्र ऐसा नेता






नारा लोकेशरू जगन मोहन रेड्डी पर आरोग्य श्री के तहत1600 करोड रुपए के बकाया! मंत्री नारा लोकेश! अमराव. तीरू आंध्र प्रदेश के शिक्षा और आईटी शाखा मंत्री नारा लोक. `श ने दावा किया है कि यह पूर्व मुख्यमंत्री जगन मोहन रेड्डी है जिन पर आरोग्य फ्री नेटवर्क अस्पतालों का 1600 करोड रुपए का बकाया है? पिछली सरकार ने बुधवार को आरोग्यश्री योजना बदलकर आरोग्य श्री कर दिया था उन्होंने पत्रिका में आरोग्य मंत्री आपेशिष्ट शीर्षक से प्रकाशित आलेख का हवाला देते हुए जगन मोहन रेड्डी लोगों को गुमराह कर रहे हैं उन्होंने कहा की जनता उनकी बातों पर नहीं आने वाली है!

# अकुला वेंकटरमणा मंत्री लोकेश ओएसडी के रूप में

अमरावती : मार्कापुरम शहर के अकुला वेंकटरमण को राज्य मानव संसाधन विकास मंत्री नारा लोकेश का ओएसडी नियुक्त किया गया है। वह पहले पूर्वी गोदावरी जिले के चिंतूर क्षेत्र में आईटीडीए परियोजना अधिकारी के रूप में काम करते थे। उस समय उन्होंने वहां के आदिवासियों के जीवन स्तर को सुधारने के लिए कड़ी मेहनत की। बाद में, उन्होंने कडपा जिले के बडवेल राजस्व प्रभाग के आरडीओ के रूप में प्रभावी ढंग से काम किया और उन सरकारी संपत्तियों की रक्षा के लिए सार्वजनिक प्रशंसा हासिल की, जिन्हें अलग किया जा रहा था। राष्ट्रमंडल में आयोजित ग्रुप 1 MOTI परीक्षा में प्रथम स्थान प्राप्त करके अकुला वेंकटरमणा युवा महिलाओं और पुरुषों के लिए मार्गदर्शक बन गए।

# రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమాలు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ వృద్ధాశ్రమంలో సేవా కార్యక్రమం నిర్వహించింది ఇలియట్! విశాఖపట్నం: రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఎలియట్ ఆశ్రమ గృహ ఆటో భీమ్ నగర్‌లో 100 మంది సభ్యులకు అల్పాహారం అందించింది! రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఇలియట్ సౌజన్యంతో ఆటో భీమ్ నగర్‌లో అన్నదానకార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఎల్లప్పుడూ స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉంటుంది! విశాఖపట్నం అంతటా నిరుపేదలకు సహాయం చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ వైజాగ్ ఎలియట్ ప్రెసిడెంట్ రాఘవేంద్ర మిశ్రా, సచిన్ వెంకటరామన్, కోశాధికారి నట్వర్ రాథోడ్, మహేష్ కుమార్ టెక్ గియారా జె రాజు, ప్రోగ్రామ్ డైరెక్టర్ మయాంక్ జైన్ పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో నిరుపేదలకు అల్పాహారం అందించారు.

# రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వానికి నివేదిస్తాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరనున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ యూనియన్ నాయకులు గంట్ల శ్రీనుబాబు తెలిపారు. ఈ మేరకు గురువారం విశాఖ పౌరగ్రంథాలయంలో నిర్వహించిన ఏపిబ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల అర్బన్ యూనిట్ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. 2014నుంచి 2019 నడుమ జర్నలిస్టులకు టిడ్కో ఇళ్లు కేటాయించేందుకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. ఆ తరువాత వైసీపీ ప్రభుత్వం అర్హులైన జర్నలిస్టులకు మూడుసెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలను కేటాయించేందుకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు తీసుకోవడం జరిగిందన్నారు. అయితే నేటికి కూడా జర్నలిస్టుల ఇళ్ల కల సాకారం కాలేదన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను రాష్ట్ర కార్యవర్గంతో కలుసుకొని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులకు ఒకే పాలసీని ప్రభుత్వం అమలు చేస్తుందని ఇప్పటికే ఆ విషయాన్ని తమ రాష్ట్ర కార్యవర్గానికి ప్రభుత్వ పెద్దలు తెలియజేశారన్నారు. అలాగే అన్ని కమిటీల్లోనూ సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరనున్నట్లు చెప్పారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ కు తమ సహకారం నిరంతరం అందిస్తామన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అర్బన్ యూనిట్, అధ్యక్ష, కార్యదర్శులు పి.నారాయణ్, జి.శ్రీనివాసరావులు మాట్లాడుతూ దశాబ్ధాలుగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలు మేరకు వ్యవహరించాల్సి ఉంటుందని కాబట్టి ఆదిశగానే ప్రయత్నాలు చేస్తామన్నారు. ఇక జర్నలిస్టుల సంక్షేమానికి తమ అసోసియేషన్ కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ఏపి బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ విశాఖ యూనిట్ అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు, కార్యదర్శి మదన్ తదితరులు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియాలో సేవలందిస్తున్న జర్నలిస్టులకు తమ పరిధి మేరకు అందుబాటులో ఉంటూ సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. తమ కార్యవర్గం నిరంతరం జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పాటుపడుతుందన్నారు.

సమావేశంలో బ్రాడ్ కాస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు పి. నర్సింగరావు, నాయుడు, కె. బాబూరావు, మళ్ల దేవత్రినాథ్, నాయుడు, ఏ.సురేష్, ఏ.శేషు, జిఆర్ ఎస్ రమేష్, ఎన్.నెలరాజు, శివ దిలీఫ్ తదితరులు పాల్గొన్నారు

# లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఎన్టీఆర్ భరోసా పథకం క్రింద జిల్లాలో అనకాపల్లి మండలం, గోపాలపురం సచివాలయ పరిధిలోగల పీతా రామలక్ష్మి కి వితంతు పెన్షన్. 4,000 రూపాయలను గురువారం ఉదయం 6 గంటలకే జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ స్వయంగా పంపిణీ చేశారు.జిల్లాలో సామాజిక పింఛన్లను పింఛను దారులకు ఇళ్ళవద్దే ఆగస్టు ఒకటి ఉదయం 6 గంటల నుండి పంపిణీ చేయడానికి పూర్తి చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శచిదేవి, ఎంపీడీవో, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పర్యవేక్షించిన కలెక్టర్ విజయ కృష్ణన్**

అనకాపల్లి జిల్లాలో ఉదయం 6 గంటల నుంచే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.జిల్లాలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పర్యవేక్షించారు. ఎప్పటి కప్పుడు అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల కార్యక్రమం చురుకుగా సాగుతోంది..జిల్లాలో మొత్తం 2,62,624 మంది లబ్ధిదారులకు అందజేయ నున్నారు. మొత్తం నగదు 108 కోట్ల 41 లక్షల 58 వేల 500 రూపాయలు. ఒకటో తేదీనే 100 శాతం పింఛన్లు పంపిణీ చేసేవిధంగా జిల్లాలో జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకున్నారు.వేకువ జామునే పింఛన్లు తీసుకుంటూ పింఛనుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్ర పురోగతి " అంశం పై జరిగిన సదస్సు లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దశపల్లా లో బాబు పరిపాలన - రాష్ట్ర పురోగతి " అంశం పై జరిగిన సదస్సు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం అభివృద్ధి తుంగలో తొక్కి, స్వప్రయోజనాలకు ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. ప్రజలకు అనుకూలంగా పరిపాలన చేయాలని, లేదంటే అధోగతి తప్పదని , ప్రజల కు మంచి పాలన అందించాలని దీనికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం చేయాలని కోరారు. గౌరవ సిఎం బాబు, డిప్యూటీ సిఎం పవన్ పాలన అద్భుతంగా ఉందని కొనియాడారు. నూతన సంస్కరణలు చేస్తారని, ప్రజల అభివృదే ధ్యేయంగా కూటమి పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రం లో గతంలో వైసిపి పరిపాలనతో విసిగి పోయిన ప్రజలు తెలుగుదేశం-జనసేన - బిజెపి కూటమికి జై కొట్టారన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వం ఏర్పడి 50 రోజులు పూర్తి అయిన సందర్భంగా కార్యక్రమం ఏర్పాటు చేసిన రామ్ గారిని అభినందించారు. కార్యక్రమంలో పెద్దలు దాడి వీరభద్ర రావు మేధావులు, వివిధ రంగాల లో నిష్ణాతులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ వాడేవారికి భారీ గుడ్‌న్యూస్

## రూ.300 సబ్సిడీ.. మరో 8 నెలల పాటు..!



దేశంలోని మోడీ సర్కార్ ప్రజల కోసం ఎన్నో పథకాలను తీసుకువస్తోంది. ముఖ్యంగా గ్యాస్ సిలిండర్ వినియోగదారుల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటుంది. ఎన్నికలకు ముందు గ్యాస్ సిలిండర్ ధరలను భారీగానే తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు నెల ప్రారంభమైంది. ఈ నెలలో మరోసారి కోట్లాది మందికి సాధారణ వినియోగదారుల కంటే తక్కువ ధరకే ఎల్‌పేజీ సిలిండర్లు అందనున్నాయి. ముఖ్యమైన విషయం ఏమిటంటే, కస్టమర్‌లు వచ్చే ఎనిమిది నెలల వరకు ఈ సదుపాయం పొందుతూనే ఉంటారని తెలుస్తోంది. ఏ కస్టమర్లు దీని ప్రయోజనాన్ని పొందగలరో తెలుసుకుందాం.

**రూ. 300 ప్రయోజనం**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన లబ్ధిదారులకు కేంద్ర ప్రభుత్వం 300 రూపాయల సబ్సిడీని ఇస్తుంది. దీని కింద సాధారణ వినియోగదారుల కంటే లబ్ధిదారులకు 300 రూపాయల తక్కువ సిలిండర్ లభిస్తుంది. ఉదాహరణకు దేశ రాజధాని ఢిల్లీలో సాధారణ కస్టమర్లు రూ.803కే ఎల్‌పేజీ సిలిండర్‌ను పొందుతున్నారు. అదే సమయంలో ఉజ్వల లబ్ధిదారులు రూ.300 తగ్గింపుతో రూ.503కే సిలిండర్‌ను పొందుతున్నారు. అయితే ఎన్నికలకు ముందు ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద పొందిన సిలిండర్లపై రూ.300 తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది కేంద్రం. అయితే ఇప్పుడు మరోసారి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. అప్పుడు ప్రకటించిన సబ్సిడీ పథకం మరో ఎనిమిది నెలల పాటు కొనసాగే అవకాశం ఉందని కేంద్ర వర్గాల ద్వారా సమాచారం. కేంద్ర కేబినెట్‌లో కూడా ఈ పథకం కొనసాగింపుపై నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

**ఎనిమిది నెలల పాటు..**

ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద కవర్ చేయబడిన లబ్ధిదారులు మార్చి 31, 2025 వరకు ఎల్‌పీజీపై రూ. 300 సబ్సిడీని పొందుతారు. దీని అర్థం వచ్చే 8 నెలల వరకు వినియోగదారులు రూ. 300 తగ్గింపును పొదుతారు. పథకం లబ్ధిదారులకు ఒక సంవత్సరంలో 12 రీఫిల్స్ అందుకుంటారు. ఈ పథకం కింద 14.2 కిలోల సిలిండర్‌పై మాత్రమే రూ.300 సబ్సిడీ లభిస్తుంది.

**2016లో ప్రారంభమైంది**

ఈ పథకం 2016 సంవత్సరంలో ప్రారంభించారు. పథకం లబ్ధిదారుల గురించి చెప్పాలంటే, 9 కోట్ల మందికి పైగా ఉన్నారు. అదే సమయంలో ఈ పథకం కింద 75 లక్షల కొత్త కనెక్షన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఈ విధంగా 10 కోట్ల మందికి పైగా లబ్ధిదారులు ఉంటారు.

# ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణను రాష్ట్రాలు చేయొచ్చు.. సుప్రీం కీలక తీర్పు



**ఢిల్లీ:** ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణపై సుప్రీంకోర్టు గురువారం కీలక తీర్పు వెలువరించింది. విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం స్పష్టంచేసింది. ఈమేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం పక్కనబెట్టింది. 6:1 మెజారిటీతో సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం నేడు తీర్పు వెలువరించింది. తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది.


"వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ/ఎస్టీ వర్గాల వారు పైకి రాలేకపోతున్నారు. ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుంది. అందుకే 2004 నాటి ఈవీ చిన్నయ్య తీర్పును మేం వ్యతిరేకిస్తున్నాం. రాష్ట్రాలు ఉపవర్గీకరణ చేసుకునేందుకు అనుమతి కల్పిస్తున్నాం'' అని సీజేఐ ధర్మాసనం స్పష్టంచేసింది. అణగారిన వర్గాల వారికి మరిన్ని ప్రయోజనాలు కల్పించేందుకు రిజర్వ్‌డ్ కేటగిరీలో రాష్ట్రాలు ఉప వర్గీకరణ చేసుకోవచ్చని కోర్టు వెల్లడించింది. ధర్మాసనంలో దీనికి అనుకూలంగా ఆరుగురు న్యాయమూర్తులు తీర్పు చెప్పగా.. జస్టిస్ బేలా ఎం.త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.

ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ కోటా రిజర్వేషన్లలో 50శాతాన్ని వాల్మీకి, మజహబీ సిక్కు సామాజికవర్గాలకు తొలి ప్రాధాన్యంగా ప్రత్యేకిస్తూ 2006లో పంజాబ్ ప్రభుత్వం చట్టం తీసుకొచ్చింది. అయితే, ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ చెల్లదంటూ పంజాబ్, హరియాణా హైకోర్టు 2010లో తీర్పు వెలువరించింది. ఈవీ చిన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం 2004లో వెలువరించిన తీర్పును ఉల్లంఘించేలా పంజాబ్ చట్టం ఉందని హైకోర్టు అభిప్రాయపడింది. షెడ్యూల్డ్ కులాల జాబితాలోకి ఏదైనా సామాజిక వర్గాన్ని చేర్చాలన్నా, తొలగించాలన్నా పార్లమెంటుకు మాత్రమే అధికారం ఉంటుందని, రాష్ట్రాల శాసనసభలకు కాదని ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు 2004లో తీర్పు చెప్పింది. దాన్నే పంజాబ్, హరియాణా తమ ఉత్తర్వులో హైకోర్టు ప్రస్తావించింది.

దీంతో, హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ పంజాబ్ ప్రభుత్వం అప్పట్లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అనంతరం దీనిపై మరో 22 పిటిషన్లు దాఖలయ్యాయి. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ కూడా ఇందులో వ్యాజ్యదారుగా ఉన్నారు. ఈ పిటిషన్లను విచారించిన అయిదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం.. 2020లో ఈ వివాదాన్ని విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసింది. దీనిపై సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ఈ ఏడాది ఆరంభంలో విచారణ జరిపి తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఉపవర్గీకరణ చేసుకొనేలా రాష్ట్రాలకు అనుమతినిస్తూ గురువారం కీలక తీర్పు వెలువరించింది. విచారణ సమయంలో కేంద్రం కూడా ఎస్సీ/ఎస్టీలో ఉపవర్గీకరణను సమర్థించింది.

# 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగింది

## ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారు : మందకృష్ణ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, (విశాఖ సమాచారమ్):** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు చారిత్రత్మక తీర్పు వెల్లడించింది. ఎస్సీల ఉపవర్గీకరణకు రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయ స్థానం తమ తీర్పులో చెప్పింది. ఎస్సీ వర్గీకరణ చెల్లుబా టుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం 6:1 నిష్పత్తితో ఈ తీర్పును వెలువరించింది. విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని పేర్కొన్న చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం దీనివల్ల ఎస్సీ ఎస్టీలోని వెనుకబడిన కులాలకు లబ్ధి చేకూరుతుందని అభిప్రాయపడింది. కాగా.. సుప్రీంకోర్టు తీర్పుతో మంద కృష్ణమాదిగ భావోద్వేగానికి గురయ్యారు.. మీడియా ఎదుట కంటనీరు పెట్టుకున్న మంద కృష్ణ.. తమ 30 ఏళ్ల పోరాటానికి న్యాయం జరిగిందంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు తీర్పు న్యాయాన్ని బతికించిందంటూ పేర్కొన్నారు.

ఎస్సీ ఎస్టీ వర్గీకరణ ప్రక్రియ వేగవంతానికి ప్రధాని మోదీ చొరవ తీసుకున్నారని మందకృష్ణ పేర్కొన్నారు. అమిత్‌షా, వెంకయ్యనాయుడు, కిషన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వర్గీకరణ చేసేలా చూసిన చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలంటూ పేర్కొన్నారు. ఈ విజయాన్ని అమరులకు అంకితం ఇస్తున్నామని.. రిజర్వేషన్ల సిస్టమ్ ఇప్పుడు రెండో అడుగు వేయబోతుందని పేర్కొన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ అనివార్యమని పేర్కొన్న మందకృష్ణ.. వర్గీకరణకు సంబంధించిన జీవోలు వచ్చిన తర్వాతే ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమడ్ చేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు సరిచేసుకోవాల్సిన అవసరం ఉందని.. రీనోటిఫికేషన్లు ఇవ్వాలని మందకృష్ణ మాదిగ కోరారు.. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సభ నిర్వహిస్తామని.. తమకు సహకరించినవారి కోసం అభినందన సభ ఏర్పాటు చేస్తామంటూ మందకృష్ణ కోరారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.